18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 28 డిసెంబర్ 2024 | పేజీలు 12

సూర్య ఎఫెక్ట్

## కబ్జాకు అడ్డుకట్టు...
## బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని ముదరందొడ్డి గ్రామపంచాయతీ సుద్దులకుప్పం గ్రామం వద్ద ముదరందొడ్డి దయ్యాల బండ కబ్జా అన్న సూర్య కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వి.కోట తాసిల్దార్ దయ్యాల బండ వద్ద ఇది ప్రభుత్వ భూమి.. ఎవరు ప్రవేశించ కూడదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రవేట్ ఫామ్ హౌస్ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే, అక్రమంగా ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పాత్రికేయులు కృషి చేయడం అభినందనీయమనిపంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





## మందుబాబుల గగ్గోలు..
# చేష్టలుడిగిన ఎక్సైజ్

### యథేచ్చగా కల్తీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మారినా "కొత్త సీసాలో పాత సార" అన్నట్లుగా మారిందని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వ విధానాలను ప్రక్షాళన చేసిన తెలుగుదేశం ప్రభుత్వం నాణ్యమైన మద్యం అందిస్తామని హామీ ఇచ్చి ఆ మేరకు పంపిణీ చేస్తున్నారు. అయితే మద్యంషాపుల్లో పనిచేస్తున్న సేల్స్‌మెన్లు చేతివాటంతో మందుబాబులు ఆవేదన చెందుతున్నారు. అబ్కారీశాఖను గతంలో రెండుగా విడదీసిన ప్రభుత్వం ఇప్పుడు తిరిగి ఒక గొడుగు కిందకు తీసుకొచ్చారు. ఎక్సైజ్ శాఖను బలోపేతం చేసినా అందులోని వారు గత పోకడలు వదలకపోవడంతో మద్యం అమ్మకాల్లో అవకతవకలు సాగుతున్నాయి. మద్యం షాపుల్లో పని చేస్తున్న సేల్స్‌మెన్‌లు కల్తీతో మందుబాబులకు చుక్కలు చూపిస్తున్నారు. మద్యం సీసాలకు వేసిన సీలు వేసింది వేసినట్లుగానే ఉండేవిధంగా తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డివిజన్ పరిధిలోని పలు షాపుల్లో ఈ తంతు సాగుతున్నట్లు తెల్సింది. ఎక్సైజ్ శాఖను ప్రభుత్వం పటిష్టం చేసిందన్నది కాగితాల్లోనే చూడొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. కేసులు కావాలన్నా ఎక్సైజ్ అధికారులు కాలు బయట పెట్టకుండా ఏర్పాట్లు మిగతా 2లో

## తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ ఆలనా... పాలనా..
# పట్టించుకునేదెవరు ?




**కానిరాని ఎమ్మెల్యే ఆరణి !**
**పట్టించుకోని బ్యాంక్ అధికారులు**
**అయోమయంలో ఖాతాదారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణానికి తలమానికంగా 107 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన తిరుపతి – కోపరేటివ్ టౌన్ బ్యాంకులో అవకతవకులు జరుగుతున్నాయని అటు ఖాతా దారుల్లో ఇటు ప్రజల్లో అనుమానాలు రేకితిస్తున్నాయి. అయిన వారికి ఆకుల్లో కానీ వారికి ప్లేట్లలో వడ్డించిన చందాగా ఇక్కడ వ్యవహారం జరుగుతుందని ప్రజలు చెవులు కొరుకొంటున్నారు. ఇది ఇలా ఉంటే గత ప్రభుత్వ పాలకులు తిరుపతి – కోపరేటివ్ టౌన్ బ్యాంకు ఎన్నికల్లో అంతా గందరగోళంగా వ్యవహరించిన తీరు తెన్నులను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఇక్కడ జరిగిన సంఘటనలు సత్యప్రమాణాల స్థాయి దాకా వెళ్లిన ఘట్టాన్ని నేటికీ ప్రజలు మరవలేకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోలుగా వ్యవహరించిన తీరును ప్రజలకు ఇంకా గుర్తుకొస్తున్నాయి. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండదండలతో బోర్డు చైర్మన్ , డైరెక్టర్లు పదవులు దక్కించుకుని వారి కనుసన్నల్లో వారికి కావలసిన వారికి బ్యాంకు లోన్‌లు, ఇంటి లోన్లు ఇప్పించడం, ఇక్కడ అంతా నియంత పరిపాలన సాగించడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అసలు తిరుపతి – కోపరేటివ్ టౌన్ బ్యాంకు లో నేటికీ ఏమి జరుగుతుందో ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి వారికే ఎరుక. ఇదివరకు ఉన్న ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి బ్యాంకుపై ప్రత్యేక దృష్టి సారించి నిత్య పర్యవేక్షణలో ఉండేవారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ఆరణి బ్యాంకు వైపు చూడట్లేదని కూడా ఖాతాదారులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. బ్యాంకు వల్ల ప్రజలకు మేలు జరుగుతుందో, కీడు జరుగుతుందో స్థానిక ఎమ్మెల్యే దీనిపైన ప్రత్యేక దృష్టి సారించి అసలు విషయాన్ని బట్ట బయలు చేయాలని ఖాతాదారులు, ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టిగా పని చేద్దాం

**జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనం నడిపిన వారివే అత్యధిక మరణాలు**
**హెల్మెట్ ధారణ ద్వారా మన ప్రాణాలను కాపాడుకుందాం**
**కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలో భాగంగా బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలలో సత్వరమే ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేలా జాతీయ రహదారుల అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో సమస్యాత్మక జంక్షన్స్, స్కూల్ జోన్లు, కాలేజీలు, హాస్పిటల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లైటింగ్, రంబుల్ స్ట్రిక్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ల లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 24 బ్లాక్‌స్పాట్స్ జాతీయ రహదారుల్లో కలవని ఇక్కడ ప్రమాదాలు నివారణపై నేషనల్ హైవే చేపట్టవలసిన చర్యలపై ఇదివరకే తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లాలో 2024 నవంబర్ వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 693 కేసులు నమోదు మిగతా 2లో

## ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : కలెక్టర్

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పేదలకు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కోరారు. శుక్రవారం సాయంత్రం గూడూరు ప్రాంతీయ వైద్యశాలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వార్డులు, శస్త్రచికిత్స థియేటర్లు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వంవీటిపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నా ఫలితాలు రావడం లేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు హాస్పిటల్ కాంపౌండ్ వాల్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుపుగా అందుకు రూ.16లక్షలు అవసరమని కోరగా వెంటనే కలెక్టర్ మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కి నియోజకవర్గ ప్రజల తరపున ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు వైద్యాధికారులు మెరుగైన మిగతా 2లో



## మందుబాబుల గగ్గోలు.. చేష్టలుడిగిన ఎక్సైజ్

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నట్లు తెల్సింది. దీంతో తమకెందుకులే అన్నీ జరిగి పోతున్నాయన్న దాంతో కార్యాలయాలకు పరిమితం అవుతున్నట్లు తెల్సింది. దీనికితోడు మద్యం దుకాణాల నుంచి నెల మామూళ్లు వసలూ చేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఎక్సైజ్ పోలీసు అధికారులు సిబ్బంది దుకాణాలు తనిఖీలు చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదే అదునుగా దుకాణంలోని వ్యక్తులు మద్యం సీసాలు కల్తీకి పాల్పడుతున్నట్లు ఆరోణలు వస్తున్నాయి. ఎక్సైజ్‌కు తోడు స్క్వాడ్ బృందాలు ఉన్నా వాళ్లు దుకాణాలను తనిఖీ చేసే పాపాన పోవడం లేదని తెలుస్తోంది. కల్తీ మద్యంతో ఏదైనా జరగరానిది జరిగే వరకు ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పరిపాటిగా మరిందన్నవిమర్శలు ఉన్నాయి. ఇకనైనా ఎక్సైజ్ పోలీసు అధికారులు మద్యం షాపుల్లో సాగుతున్న అవకతవకలపై తగిన చర్యలు తీసుకొని మందుబాబులకు నాణ్యమైన మద్యం అందించేందుకు చర్యలు తీసుకోవల్సి ఉంది.

## భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

**వాకాడు, మేజర్‌న్యూస్:** భూ సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సు నిర్వహిస్తుందని తహసిల్దార్ రామయ్య తెలిపారు. రెవిన్యూ సదస్సులు ద్వారా పేదల భూ సమస్యలకు పరిష్కరించడం కోసమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తహసిల్దార్ రామయ్య అన్నారు. శుక్రవారం వాకాడు మండలం మొలగనూరు, గంగన్న పాలెం గ్రామాలలో రెవిన్యూ సదస్సులు జరిగాయి. తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి అర్జీలను సత్వరమే పరిష్కరించడం జరిగిందన్నారు. దారి సమస్యలు రెవెన్యూ సదస్సులో అర్జీ ద్వారా సమర్పిస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మొలగనూరు ఉపసర్పంచ్ రావినూతల చెంచు కృష్ణయ్య, టిడిపి నాయకుడు దట్టం సురేష్ కుమార్, వివిధ శాఖల సిబ్బంది, రైతులు, స్థానిక ప్రజలు ఉన్నారు.



## విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా ర్యాలీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ చార్జీలను పెంచుతున్నారని, కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని రెస్కో ఎండికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి నాలుగు మండలాల జడ్పీటీసీలు ఎంపీపీలు పార్టీ కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణనాథుని హుండీ ఆదాయం రూ:1,97,76 ,188

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలోశుక్రవారం ఉదయం లెక్కించగా 1,97,76,188 రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 75 గ్రాములు, వెండి, 4 కిలోల10 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 17,242 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 35,700, వేల రూపాయలు, యుఎస్ఏ 1344 డాలర్లు, యుఎఇ10, ఇంగ్లాండ్ 35 పౌండ్స్, ఈయురో155 ఈ యూరో, కెనడా 10 డాలర్లు, మలేషియా 80,డాలర్లు ఆస్ట్రేలియా290, డాలర్స్, వంటి ఆదాయం24 రోజులకు వచ్చినట్లు ఈఓ కె.పెంచల కిషోర్ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓలు రవీంద్ర బాబు, విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి, పర్యవేక్షకులు, సిఎఫ్ఓ నాగేశ్వర్‌రావు, కోదండపాణి, శ్రీధర్ బాబు,బాలరంగ స్వామి, హుండీ ఇన్‌స్పెక్టర్, సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, హెూం కార్డ్స్, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్‌బ్యాంక్ అధికార్లు పాల్గొన్నారన్నారు.

## ప్రజా సమస్యల వేదిక అర్జీల పరిశీలన

### జాయింట్ కలెక్టర్‌కు నివేదిక

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్య పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదును పరిశీలించి, విచారణ జరిపి నివేదికను జిల్లా జాయింట్ కలెక్టర్‌కు సమర్పిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికార్లు తెలియజేశారు. ఈమేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీని మేరకు ఐరాల గ్రామానికి చెందిన శ్రీ రెడ్డి ప్రతాప్ చెందిన రెండతస్తుల భవనంలోని కొంత భాగం శిదిలావస్థ స్థితిలో ఉన్నందున, ప్రస్తుత తుపాను వర్షాలకు కూలిపోయే పరిస్తితులలో ఉన్నదని గుర్తించడమైనది. కావున చూట్టపక్కల ఉన్నటువంటి ప్రజలకు/ చిన్న పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది కావున ప్రజల భద్రత దృష్ట్యా సదరు కట్టడం లోని (బాత్రూమ్)లు తొలగించవలసినదిగా భవన యజమానికి ఐరాల గ్రామ పంచాయతీ నుండి 3 సార్లు నోటీసులు జారీ చేసినారు, కానీ వారు స్పందించకపోవడంతో ప్రజల బధ్రత దృష్ట్యా 16.12.2024 వ తేదీన రెవిన్యూ, పోలీస్ వారి సహకారం తొ ఐరాల గ్రామ పంచాయతీ అధికారులు సదరు భవనం లోని శిదిలావస్థ స్థితిలో ఉన్న బాత్రూమ్‌లు బాగాన్ని కూల్చివేయడం జరిగింది . తరువాత సదరు భవన యజమాని భార్య అయిన ఎన్.హేమలత ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ కు తన ఇంటిని కూల్చివేసినారని పిర్యాదు చేయగా ఇందుకు పరిశీలించుటకు జిల్లా ప్రజా పరిషత్ సి ఈవో, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావులు శుక్రవారం సదరు భవనమును పరిశీలించి, నివేదిక చిత్తూరు జాయింట్ కలెక్టర్‌కి సమర్పించానున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టిగా పని చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)



కాగా అందులో 364 మంది మరణించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాల ద్వారా 117 మంది మరణించడం జరిగిందని, ద్విచక్ర వాహనం ను నడిపేవారు కచ్చితంగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రాణాలు కాపాడుకోవడంపై శ్రద్ధ పెట్టాలని హెల్మెట్ దారణపై అవగాహన పెంచాలని రవాణా శాఖ, పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో గల జాతీయ రహదారులైన- 42, 69, 40, 140, 716, 71, 75, 716ల ద్వారా 349. 3 కిలోమీటర్లు, జాతీయ రహదారుల తో పాటు 347.9 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు కలవని జాతీయ రహదారులలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్, సోలార్ లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేసేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో గల బ్లాక్ స్పాట్స్ లలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, నివారణ కు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు శాఖ వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి బ్లాక్‌స్పాట్‌ను సవివరంగా వివరించారు. జిల్లాలో అత్యధికంగా జాతీయ రహదారుల వద్ద సైన్ బోర్డులు లేకపోవడంతో వాహనదారులుఇబ్బందులు పడుతున్నారని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంచు కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు కలవని, కావున లైటింగ్ లేనిచోట లైట్లు ఏర్పాటు చేయాలని రోడ్డు మలుపులు ఉన్న ప్రదేశాల్లో సైన్ బోర్డులు, జంగల్ క్లియరెన్స్ వెంటనే చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారుల అధికారులు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను వేగంతం చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనన్నారు. ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఏడు రోజుల వరకు రూ.1.5 లక్షలు నగదు రహితంగా చికిత్స అందించే పథకంపై అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వారి ప్రాణాలకు ప్రమాదమనే అంశంపై అవగాహన పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌టీఓ నిరంజన్ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ఓ డా. సుధారాణి, డిసిహెచ్ఎస్ డా.ప్రభావతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవరగ్ పరిధిలోని పలువురు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సమాయనిధి నుంచి నిధులు మంజూరు పత్రాలను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అందచేశారు. శుక్రవారం మద్యాహ్నం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 8 మందికి 14 లక్షల 77 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా కోట మండలం కర్లపూడి గ్రామం నందు చర్మ వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు చిన్న పిల్లలు నాగరాజు, హర్షాలకు క్యాంప్ కార్యాలయం నందు 20000 వేల రూపాయుల ఆర్థిక సహాయం అందించారు.

## రైతులకు ఎరువుల కొరత రానీయకండి: ఎమ్మెల్యే

శుక్రవారం సాయంత్రం వ్యవసాయ శాఖ అధికారులతో క్యాంప్ కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు వరి నాట్లు వేసుకుంటున్నారని తెలిపారు. ఈ సమయంలో రైతులు ఇబ్బంది పడకుండా, కొరత లేకుండా ఎరువులను అందించాలని అన్నారు. మీ దగ్గరకి వచ్చిన రైతులు ఎరువులు లేవని వెనుతిరగ కూడదని అన్నారు. మీ దగ్గర ఎరువులు నిల్వ లేకపోతే ఏమేమి అవసరమో నా దృష్టికి తీసుకొస్తే పైఅధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు.

# ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట : కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)



వైద్యం అందించాలని, ఆసుపత్రికి సంబంధించిన పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ గూడూరు డా.పాశం సునీల్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాలతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి వార్డులో అడ్మిషన్‌లో ఉన్న పేషెంట్లతో మాట్లాడుతూ చికిత్స ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడంలేదని తెలుపగా సంబంధిత ఏజెన్సీతో మాట్లాడి సత్వరమే రెండు నెలలు పెండింగ్ వేతనాలు వారు చెల్లించడానికి ఒప్పించారు. గత నాలుగు సంవత్సరాల నుండి సుమారు రూ.23కోట్లతో మంజూరు చేయబడిన నూతన ఏరియా ఆసుపత్రి భవనం ఇంకా పెండింగ్‌లో ఉండడం గమనించి మాట్లాడుతూ సదరు మేఘా ఏజెన్సీతో మాట్లాడి త్వరగా ఆసుపత్రి నూతన భవనం పూర్తి చేయిస్తామన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, ఓపీ తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మూడు నాలుగు నెలలలో కొత్త భవనంలోకి పలు ఓ.పి విభాగాలు షిఫ్ట్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని, అలాగే పోస్టుమార్టం గది నుండి గ్రౌండ్ లోకి మురుగు నీరు ప్రవహించి దుర్వాసన వస్తోందని వాకర్స్ అసోసియేషన్ వారు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే కోరిన మేరకు సుమారు 17 నుండి 18 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. గూడూరు పరిధిలోని పలు ప్రదేశాల్లో రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రహదారి భద్రత చర్యలు పక్కాగా అమలు చేయాలని పోలీసులకి సూచిస్తూ, సదరు రహదారి ప్రమాదకర కేసులకు సంబంధించిన బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రి వర్గాలను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం రెవెన్యూ సదస్సులను అధికారులు నిబద్ధతతో ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో చేపడుతున్నారని, తాను నాయుడుపేట విన్నమాల గ్రామ రెవెన్యూ సదస్సులో హాజరై వచ్చానని తెలిపారు. గూడూరులో వచ్చేవారం రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రైవేట్ అంబులెన్స్‌లను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారనే ఫిర్యాదు మేరకు హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు కలెక్టర్ హెచ్చరిక జారీ చేస్తూ నిబంధనల మేరకు ఆసుపత్రి నుండి అంబులెన్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఏరియా హాస్పిటల్‌ను పరిశీలించడం తద్వారా ఆసుపత్రికి మేలు కలిగే అనేక అంశాలపై సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలుపుతూ, తాను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పోస్టుమార్టం గది నుండి వచ్చే మురుగునీరు సమస్య, అలాగే నూతన ఏరియా ఆసుపత్రి భవనం నిర్మాణం వేగవంతం చేయడానికి కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటానని తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రికి సంబంధించి ఫ్రీజర్ ఏర్పాటు, జనరేటర్ వైరింగ్ మరమ్మత్తులు తదితర సంబంధిత అంశాల మంజూరుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు ఆస్పత్రి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆసుపత్రి సూపరింటెండెంట్ షరీనా, సిఎస్ఆర్ఎంఓ రవి కుమార్ తెలుగుదేవం నాయకులు, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాసనపల్లి ప్రజలకు డాక్టర్ పవన్ సూచించారు. శుక్రవారం రాసనపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయ డం జరిగింది. డాక్టర్ పవన్ ఆధ్వర్యంలో గ్రామస్థు లకు ఉచితచికిత్స అందించడం జరిగింది. డాక్టర్ పవన్ మాట్లాడుతూ ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభు త్వం చేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య కార్యక్ర మం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి వైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని పవన తెలిపారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ పవన్ తెలిపారు. రాసనపల్లె గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్, శిరీష,మల్లిగా, 104 సిబ్బంది పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం... ఒకరి మృతి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ పరిధిలోని నిమ్మకాయల మార్కెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఎనిమిది మంది గాయపడ్డారని రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం రైల్వే కోడూరు నుండి గొర్రెలు లోడ్‌తో సంతకు వస్తున్న మినీవ్యాన్‌ను లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, 8మందికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన వారిని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అఉంతరం నెల్లూరు తరలించినట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ పేర్కొన్నారు.



## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భారతదేశ ఆర్థిక,రాజకీయ సంస్కరణలో కీలకంగా వ్యవహరించిన ఆర్థిక సంస్కర్త, ఆర్‌బిఐ గవర్నర్‌గా పనిచేసి ఈ దేశ జిడిపి అత్యధికంగా 10% వరకు తీసుకురాగలిగిన ఆర్థిక శాస్త్రవేత్త, దేశ ప్రధానిగా రెండుసార్లు పనిచేసి భారతదేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థని ఉన్నత స్థాయికి తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించిన గొప్ప నాయకుడు, వివాదరహితుడు, సౌమ్యులు సీనియర్ రాజకీయ నాయకులు మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి తీరని లోటు..ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కళిందర్, ఉష,హేమంత్ రెడ్డి, శివ బాలాజీ ,అక్బర్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



## శ్రీహరిపురం పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విజయచంద్రిక మాట్లాడుతూ విద్యా ర్థులలోని సృజనత్మాకతను పెంపొం దించడానికి, నూతన ఆవిష్కరణ లకు వెలుగులోనికి రావడానికి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడుతాయాని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో విజేతలు శనివారం మండల స్థాయిలో జరుగు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని తెలియజేసారు. ఉపాధ్యాయులు గోపి, రాధాకుమారి, సునీత, వెంకటేశు, విజయవర్మ, వెంకమరాజు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు

### డీఎస్పీ వివి.రమణకుమార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** రక్షణ నిలయానికి వచ్చిన ప్రతి పేదవారికి న్యాయం చేసేందుకే పోలీస్ యంత్రాంగం నిఘానేత్రాల లాగా పనిచేయడం జరుగుతుందని గూడూరు డిఎస్పి వి.వి.రమణ కుమార్ తెలిపారు. శుక్రవారం వాకాడు లోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్టేషన్లోని క్రైం రికార్డులను పరిశీలించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండ లంలోని స్టేషన్ పరిధిలోనున్న గ్రామాలలో వాకాడు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారన్నారు, క్రైమ్ కేసులు తగ్గాయన్నారు. ముఖ్యంగా పోలీసులు ప్రజల మధ్య రిలేషన్షిప్ కొనసాగా లన్నారు. రక్షణ నిలయానికి వచ్చిన పేదవాడికి వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు. రాత్రి వేళలో టైం ప్రకారం పెట్రోలింగ్ తప్పనిసరి అన్నారు, ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు, సర్కిల్, పోలీస్ స్టేషన్ పనితీరును డి.ఎస్.పి రమణకుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ భాష, సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, పోలీస్ సిబ్బంది, హెూంగార్డులు ఉన్నారు.



# కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్ఆర్సీపీ మహాధర్నా

### పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి
### శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ధర్మకర్తలమండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్ వైయస్సార్సీపి నాయకులతో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ శ్రీకాళహస్తి ఏపీ ఎస్పీడీ సీఎల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ వినియోగదారులు కరెంటు చార్జీల భారం మోయలేకపోతున్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని, ట్రూఅప్‌చార్జీలు ఎత్తివేస్తామని, అవసం మైతే వినియోగదారులేకరెంటుఉత్పత్తి చేసుకుని, అమ్ముకునేలా చేస్తా మని ఎన్నికల ముందు చంద్రబాబు కూటమి పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు భారీగా పెంచి పేదల నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకున్నారు. కరెంటు చార్జీలకు సంబంధించి ఇప్పటికే రూ.6వేల కోట్ల బాదుడు మొదలైంది. మరో 9,412.50 కోట్ల భారం వచ్చే జనవరి నుంచి వినియోగదారులపై మోపేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్లో వచ్చిన కరెంటు బిల్లులకు, నవంబర్, డిసెంబర్లో వచ్చిన కరెంటు బిల్లుల్లో బాదుడు కనిపించడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొవి చంద్రయ్య నాయుడు, మాజీ వర్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ బాషా, మాజీ కౌన్సిలర్లు ఉదయ్‌కుమార్, ఉత్తరాత్రి శరవన్ కుమార్,ఈశ్వర్ రెడ్డి, హరినాథ్‌నాయుడు, శ్రీవారిసురేష్, రామచంద్రయ్య, వెంకటేశ్వ ర్లు, సునీల్ నాయుడు, రామచంద్రారెడ్డి, సుందరరామరెడ్డి, ఫాజల్, శివయాదవ్, కృష్ణయ్య, శేఖర్, బాబు, మస్తాన్, గఫూర్, రాజా ముది రాజ్, రమేష్, సుధాకర్‌రెడ్డి, ధన, కళ్యాణ్, గోపి, డాక్టర్ శంకర్, రాజ్ ప్రకాష్, కటికాల రమేష్, రాజ్‌కుమార్, పెరుమాళ్, చెంచయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం, హరినాథ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, చెర్లోపల్లి శ్రీనివాసులు, గంగాధరం, శ్రీరాములు రెడ్డి, గిరి రెడ్డి, నరసింహులు, కనపర్తి రాజా, రాజా, సెల్వ, నాగేంద్ర, సునీత సింగ్, భారతమ్మ, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలపై పోరుబాట -ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం పేదల విద్యుత్ చార్జీల భారం మోపడం పై వైసిపి ఆందో ళన బాటపట్టింది. శుక్రవారం ఉద యం డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ వద్ద పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని జగన్ పోరుబాట కార్యక్రమంను గూడూరు నియోజక వర్గం సమన్వయ కర్త ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినారు. మేరుగ మురళీ మాట్లాడుతూ పేద ప్రజలపై తెలుగు దేశం ప్రభుత్వం ఏనాడు దయ చూపలేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ప్రతి సారి చంద్రబాబు నిరంకుశంగా వ్యవహరించారని అది ప్రజలు మరిచి పోలేదన్నారు. దానికి కొనసాగింపుగానే ఇపుడు భారీ ఎత్తున విద్యుత్ చార్జీల భారం మోపినట్లు తెలిపారు. చార్జీల భారం చంద్రబాబు మోపి మాజి ముఖ్యమంత్రి జగన్ వల్లే అనడం సిగ్గు చేటన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలన డిమాండ్ చేశారు. ఆందోళన అనంతరం నాయుకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి విద్యుత్ శాఖ ఎఇకి వినతి పత్రం సమర్పించినారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయుకులు భక్త వత్సలా రెడ్డి, ఓడూరు బాలకృష్ణ రెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి బూదురు గురవయ్య, బట్టా గోపి యాదవ్, సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సంపత్ రెడ్డి, కోటి రెడ్డి, సురేష్ రెడ్డి, పూర్ణ చంద్ర, రూప్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, కస్తూర్‌రెడ్డి, నాగరాజు, యద్దల మధు సూదన్ రెడ్డి, మెట్టా రాధారెడ్డి దాసరి వెంకటేశ్వర్లు, జమళ్ళ సుకన్య, అన్నం మురళిగౌడ్, దేవళ్ల శ్రీధర్ రెడ్డి, జలీల్, బాబు, అల్తాఫ్, బొడ్డు జయ రామయ్య, మున్నా షఫీ, సుజన రెడ్డి, నాగిశెట్టి శారదమ్మ, కొట్టు అశోక్, అల్లం వెంకటేశ్వర్లు, ప్రశాంత్‌రెడ్డి, అశ్విన్ రెడ్డి, బల్లి వెంకటేశ్వర్లు, యల్లా శ్రీనివాసులు రెడ్డి, చంద్రమోహన్ యాదవ్ పాల్గొన్నారు.



## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నాగ సౌజన్య

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నాగ సౌజన్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక తపో వనంనకు ఎదురుగా ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే వినూత్న కార్యక్రమంలో భాగంగా బాలికల హక్కులపై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం సురేష్ మాట్లాడుతూ బాలికలు అన్నీరంగాల్లో ముందున్నారని, బాలికలను తక్కువ చేయరాదన్నారు. బాలికల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు భారతదేశంలో అమలువుతున్నా యని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిత్తూరు మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య మాట్లాడు తూ ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా చదువు ఇతర విషయాల్లో ప్రోత్సాహం అందించాలన్నారు. బాలికలకు ధైర్యా న్ని నింపి, దేశ పురోగతికి, విజన్ 2047 సిద్ధంగా ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య టెక్నో పాఠశాల ఆర్ఐ చక్రధర్, ప్రిన్సిపాల్ సాగరిక,. అకడిమిక్ డీన్ ఇక్బాల్, సి బ్యాచ్ ఇంచార్జ దుర్గాప్రియ. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజి ప్రధానికి ఘన నివాళి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మాజి డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌ఏ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. శుక్రవారం ఉదయం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ సంస్కరణలు దేశానికి చుక్కానిలా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన పేదల మనిషని ప్రారంభించిన ఉపాధి హామీ పథకంతోపాటు పలు సంస్కరణలు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, పట్టాభిరెడ్డి, మునిశేఖర్, చిరంజీవి, రవీంద్రారెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంటా శ్రీనివాసులురెడ్డి, వేమయ్య, పూల చంద్రశేఖర్, టామ్‌టామ్ రాజు పాల్గొన్నారు.

**క్యాలండర్ ఆవిష్కరణ...** అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందనూరు వెంకట కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కందనూరు వెంకటేశ్వర వరప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ యారం మంజులమ్మ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు రమణయ్య, యారం సురేష్, వెంకటేశ్వరరావు, నారాయణ, సురేష్, మోహనరావు, సుబ్బారావు పాల్గొన్నారు.



# విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్‌దే

**- మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పి షణ్ముగం**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సెల్ తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో..? దమ్ముంటే చర్చకు రావాలని జగన్ కు సవాల్ విసిరారు. తన పార్టీ ఉనికి కోసం జగన్ సరి కొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను షణ్ముగం నిలదీశారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు.



**5 ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదు:** ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని షణ్ముగం మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్ట వేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లలో ఒక్క రూపాయి కూడా విద్యుత్‌చార్జీ పెంచలే దని, తమ నాయకుడి సమర్ధ నాయకత్వానికి నిదర్శనమన్నారు.

**నిజంగా జగన్ తుగ్లకే:** జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని షణ్ముగం ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు.

**ఆ 11 మందికి కనిపించడం లేదు:** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలంతా గుర్తిస్తున్నారని, వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలకు మాత్రం కనిపించడం లేదని మండిపడ్డారు.

# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బా రాయుడు విచ్చేశారు. వారిని దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద దేవస్థానం తిరుపతి జిల్లా ఎస్పి యల్. సుబ్బరాయుడు వారిని దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి. సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్. టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. పిఆర్ఓ రవి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి. శ్రీకాళహస్తి పట్టణం సీఐ డి గోపి. తదితరులు పాల్గొన్నారు.



# ఆర్పీలతో సమీక్ష సమావేశం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ- మెప్మా ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర, కమిషనర్ రమణారెడ్డివారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే ఉద్దేశంతో ప్రతి సంఘ సభ్యులు కుటుంబ సంవత్సరాల ఆదాయం లక్షకు తగ్గకుండా జీవనోపాదులను మెరుగుపరచుకోవాలని అందుకు అవసరమైన శిక్షణలు మార్కెటింగ్ సదుపాయం ఆర్థిక సహాయం అందిస్తామనితెలియజేశారు. సంఘ పరిధిలోని వివిధ రకాల సేవలు అందించేందుకు కార్పెంటర్లు ఎలక్ట్రిషన్లో ఏసీ, టీవీ ఎలక్ట్రిషన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లురిపేర్ చేసేవారు. బ్యూటిషన్ మొదలగు సేవలు అందించే వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఎన్ఎస్డిసి,ఎస్ డి సి, ఎన్ ఎ సి, ద్వారా సర్టిఫికెట్లు తోపాటు అర్హత పొందిన వారికి జీవనోపాధి కల్పించడం జరుగుతుందన్నారు. పై తెలిపిన ఆసక్తిగలవారు 28 నుండి 31 వరకు మెప్మా ఆఫీసు నందు వివరాలు నమోదు చేసుకోవలసినదిగాకోరారు. జనవరి ఒకటవ తేదీ నుండి పురపాలక సంఘ కార్యాలయం నందు సర్వీస్ ప్రొవైడ్యేషన్ రిజిస్ట్రేషన్ మేళనిర్వహించబడును. అర్హత గల అభ్యర్థులందరూఆధార్ కార్డు,పాన్ కార్డు, బ్యాంకు పాస్బుక్ జిరాక్స్, ఫోటోలు రెండు తీసుకురావాలని బాబా సిటీ మిషన్ మేనేజర్ మెప్మా వారు కోరారు.



# వర్షం వస్తే చాలు వాహన చోదకులకు అవస్థలు తప్పవు !

**- వర్షాకాలంలో చవటపల్లికి దారి చూపండి గ్రామస్తులు విజ్ఞప్తి**

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం పి కొత్తకోట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చవటపల్లి గ్రామం దగ్గర ఉన్న బ్రిడ్జ్ వద్ద వర్షం వస్తే చాలు వాహన శోధకులకు అవస్థలు తప్పలేదని పలువురు వాహన సదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు వస్తే చౌటుపల్లి బ్రిడ్జి దగ్గర నీళ్లు నిలవడం చేత చవటపల్లికి దారి లేకుండా పోతుందని గ్రామస్తులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు చెప్పారు ఐదు సంవత్సరాలు క్రితం బెంగుళూరు -నాయుడుపేట జాతీయ రహదారి నిర్మించినా చవటపల్లి దగ్గర నిర్మించిన బ్రిడ్జి వద్ద వర్షం నీరు నిలవకుండా చేయడానికి శాశ్వత పరిష్కారం చూపక పోవడంతో వాహన శోధకులు, చవటపల్లి గ్రామస్తులకుఅనేక ఇబ్బందులు ఏర్పడినట్లు తెలిసింది అయితే బ్రిడ్జ్ వద్ద వర్షం నీరు నిలవడానికి ఒక ట్యాంక్ నిర్మించారు అయినా కూడా భారీగా వర్షాలు రావడం చేత ట్యాంక్ నుండి రోడ్డుపై, బ్రిడ్జి కింద నీరు ప్రవహించడం చేత బెంగళూరు- నాయుడుపేట జాతీయ రహదారిపై తిరిగే వాహనాలు, చిత్తూరు- తిరుపతి, తిరుపతి- చిత్తూరు ప్రతిరోజు తిరిగే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు రాకపోకలకు సర్వీసు రోడ్లలో 3 గంటల నుండి 5 గంటల వరకు అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. కాబట్టి సంబంధించిన అధికారులు చవటపల్లి బ్రిడ్జి దగ్గర వర్షం నీరు నిల్వకుండా చేసి శాశ్వత పరిష్కారం చేయాలని చవటపల్లికి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, వాహన శోధకులు కోరుతున్నారు.



# విద్యుత్తు చార్జీల పెంపును నిరసిస్తూ వైకాపా ర్యాలీ

**పలమనేరు, మేజర్ న్యూస్:** కరెంటు చార్జీల పెంపుతో ఆంధకారంలోకి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ శుక్రవారం ఉదయం పలమనేరు నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో జరిగింది. కరెంటు చార్జీల పెంపును కూటమి ప్రభుత్వం తక్షణమే ఉసంహరించుకోవాలి. లేని యెడల చార్జీల పెంపును ఉపసంహరించుకునే వరకు మా వైసీపీ పోరాటంఆగదన్నారు. ఇందులో ప్రధానమైన డిమాండ్స్ :ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొసాగించాలి.తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలపై కరెంట్ చార్జీల బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,ప్రజల తో కలిసి పలమనేరు పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సంబంధిత అధికారికి విద్యుత్ చార్జీల తగ్గింపు కొరకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అందజేశారు.ఈ సందర్భంగా వెంకటే గౌడ మాట్లాడుతూ... తప్పుహామీలతో గద్దెనెక్కి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు చుక్కలు చూపుతున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ,15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలని,ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలని,ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు, కృష్ణమూర్తి, మురళీకృష్ణ, చెంగారెడ్డి,శ్యాంసుందర్ రాజ్, నాగరాజ్, శ్రీనివాసులు, బాబాజాన్, చలపతి రెడ్డి, హైదర్, ముజ్జు, ప్రహల్లాద, గణేష్ యాదవ్, రవిరమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



# 30 నుండి తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారికి ఏడాది పూర్తి నిర్వహించే 450 పై చిలుకు ఉత్సవాలలో 25 రోజుల ~~అత్యంత సుదీర్ఘమైన అధ్యయనోత్సవాలు ఈ ఏడాది డిసెంబరు 30~~ నుంచి 2025 జనవరి 23వ తేదీ వరకు తిరుమల ఆలయంలో ఘనంగా జరగనుంది. సాధారణంగా ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ పాసుర పారాయణంగా పిలిచే ఈ అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను 25 రోజుల పాటు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీవైష్ణవులు పారాయణం చేస్తారు. కాగా, తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూత్రందాది, 24వ రోజున శ్రీవరాహస్వామివారి శాత్తుమోర, 25వ రోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

**శ్రీవారిని అభిషేక సేవలో పలువురు ప్రముఖులు :** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని నిర్వహించే అభిషేకం సేవలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, నూతన వధూవరులు పీవీ సింధు, వెంకట దత్త సాయిలు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# అట్టహాసంగా ప్రారంభమైన బంజారా సాంస్కృతిక కార్యక్రమాలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కార్యక్రమాలను శ్రీనివాస్ ఆడిటోరియంలో జరుగుతూ ఉన్నటువంటి కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గిరిజన ముద్దుబిడ్డ, బంజారా బిడ్డ, పార్లమెంట్ సభ్యులు అజ్మీర్ సీతారాం నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, బంజారాల యొక్క సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, ప్రాచీన మైనవని, అందులో భాగంగా లిశ్రీ వెంకటేశ్వర స్వామి తోలి మొట్టమొదటిసారిగా పాచికులు ఆడినటువంటి బంజారా బిడ్డ 12వ శతాబ్దానికి చెందిన శ్రీ హాతిరాం బావాజీ అది బంజారాలకే దక్కడం చాలా గొప్ప విషయమని, అలాగే రాష్ట్రంలోనూ, భారతదేశంలోనూ, శ్రీ హథిరాం బావాజీ యొక్క ఆస్తులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మూడే హరి చోహన్ నాయక్ కి అభినందిస్తున్నాను ఎందుకంటే తిరుపతిలో వెంకటేశ్వరస్వామి, హాతిరాంబావాజీ యొక్క చరిత్ర గురించి తెలియజేస్తున్నటువంటి హరి చౌహాన్ కి నా యొక్క అభినందనలు అని గొప్పగా చెప్పడం ఈ సభ వేదికంగా జరిగింది. బంజారా జాన్ సంగ్ అధ్యక్షులు శ్రీ మూడే హరి చౌహాన్ నాయక్ మాట్లాడుతూ ఈ జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కార్యక్రమంలో అన్నమయ్య కీర్తనలు, శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క కళ్యాణం , జాతీయ నృత్యాలు, భరతనాట్యం ,కూచిపూడి సాంస్కృతిక ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ , ప్రజలకు మరింత ముందుకు తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది . మాల్యా వెంకటేష్ నాయక్, వినోద్ రాథోడ్ , హేమంత్ నాయక్ చంద్రశేఖర్‌నాయక్ మధుకర్‌నాయక్ నాగేంద్ర నాయక్ బాణావత్ వెంకటేష్‌నాయక్, కిషోర్‌నాయక్ ప్రియాంకనాయక్ రాజా నాయక్, పెద్ద సంఖ్యలో గిరిజన నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గిరిజన నాయకులు బంజారా వైస్ ప్రెసిడెంట్ మాల్యా వెంకటేష్ నాయక్, బంజారా లీడర్లు చంద్రశేఖర్ నాయక్ వినోద్ నాయక్ సతీష్ సౌందర్య నాయక్ అలాగే రాజా నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# మన్మోహన్ సింగ్ నాకు చానా ఆప్తుడు.. మేమిద్దరం అన్నదమ్ముల ఉండే వాళ్లం

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో నేను, (చింతా మోహన్) నా భార్య (చింతా రేవతి) డాక్టర్ మన్మోహన్ సింగ్, మరియు ఆయన భార్య నలుగురం ప్రత్యేకంగా ఢిల్లీలో మన్మోహన్ సింగ్ నివాసంలో కలిసి మాట్లాడుకున్నాం. అప్పుడు మన్మోహన్ సింగ్ నాతో నా మనవడు అమెరికాలో ఉన్నాడు. వాడికి ఇంకా పెళ్లి కాలేదు. సంబంధం చూడమని అడిగారు. ఏ కులమైనా పరవాలేదా అంటే, ఓకే అన్నారు. 2004లో పీఎంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ను కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. కామ్రేడ్ హరికిషన్ సింగ్ సుర్జిత్ గారితో మాట్లాడి, ఒప్పించాను. మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త అని అందరూ అంటుంటారు. "మన్మోహన్ సింగ్ మంచి పొలిటిషియన్. అని అర్జున్ సింగ్ నాతో అన్నాడు." నిన్న కాక మొన్నొచ్చిన మన్మోహన్ సింగ్ ప్రధాని అయ్యారు. నేను కాలేకపోయాను. అని అర్జున్ సింగ్ నాతో అన్నాడు. నన్ను కేంద్ర మంత్రిగా చేయాలని డాక్టర్ మన్మోహన్ సింగ్ మూడు సార్లు ఎంతో ప్రయత్నం చేశాడు. (యుపీఏ ప్రభుత్వం హయాంలో) కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడ్డం పడ్డాడు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం శంకుస్థాపన కార్యక్రమానికి పదివేల మందితో మీటింగ్ చేయాలంటే, వొద్దు అసూయ పడతారు. 500 మందితో మీటింగ్ పెట్టమని మన్మోహన్ సూచన చేశారు. ఒక చిన్న ఎంపీగా, దళిత వర్గం నుంచి వచ్చిన నేను డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇచ్చిన సపోర్టుతో, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధికి లక్ష కోట్లు గ్రాంట్ తెచ్చాను. అంతర్జాతీయ విమానాశ్రయం, మన్నవరం బెల్ ఫ్యాక్టరీ, ఏడు జాతీయ రహదా రులు, సిమ్స్ కు ఎయిమ్స్ స్థాయి హోదా, 65 కోట్ల గ్రాంటు, 292 కోట్లతో 7008 మంది నిరుపేద మహిళలకు డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు సాధించాను. 1991లో నేను పీవీ క్యాబినెట్లో ఎరువులు రసాయనాలు శాఖ మంత్రిగా, డాక్టర్ మన్మోహన్ ఆర్థిక మంత్రిగా పనిచేశాం. తిరుపతితో డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. 45 సంవత్సరాల క్రితం జివన్ రెడ్డి వీసీగా ఉన్న రోజుల్లో ఎస్వీ యూనివర్సిటీ, మన్మోహన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేసింది. దరిద్రంలో ఉన్న భారతదేశాన్ని సంపన్న దేశంగా మార్చిన మహానుభావులు నలుగురే. వారిలో మహాత్మా గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్. పదేళ్లు ప్రధానమంత్రిగా పనిచేసిన, ఆర్థిక మంత్రిగా పనిచేసినా చిన్న మచ్చ కూడా లేకుండా, గడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్. అటువంటి నాయకులు నేడు భారతదేశానికి కావాలి. డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి చింతామోహన్, కాంగ్రెస్ నాయకులు పుష్పాంజలి ఘటించి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, శాంతి యాదవ్, ముని శోభ, రావణ్, అబ్దుల్ మజీద్ పటేల్, సమీ ఉల్లా, వెంకటేష్ గౌడ్, భాగ్యరాజు, బాల, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను నిపుణులుగా తయారు చేయడమే బీసీఎన్ విద్యాసంస్థల లక్ష్యం

**- బి.సి.నాగరాజ్ పుట్టిన రోజు సందర్భంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు**
**- ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వ్యవస్థాపక దినోత్సవం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు విద్యార్థులకు అందిస్తూ, వారిని ప్రపంచంలో తిరుగులేని నిపుణులుగా తయారు చేయడమే తమ విద్యాసంస్థల లక్ష్యమని బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీ.సీ.నాగరాజు పేర్కొన్నారు.కుప్పం ఇంజనీరింగ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.బిసిఎన్ విద్య సంస్థల అధినేత బి.సి.నాగరాజ్ జన్మదినాన్ని పునస్కరించుకొని, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో బిసిఎన్ విద్య సంస్థల వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి నాగరాజ్‌కు కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుప్పం వెనుకబడిన ప్రాంతమంలో సాంకేతిక విద్యలో విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చి దిద్దాలని ఉద్దేశంతో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, ఇతర విద్యాసంస్థలయిన డిగ్రీ, పాలిటెక్నిక్ నర్సింగ్, జూనియర్ కళాశాలలను, కుప్పం పబ్లిక్ స్కూల్ ను స్థాపించామని నాగరాజ్ తెలిపారు. బి.సి.ఎన్ విద్య సంస్థలలో చెదువుకుని ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోను ప్రభుత్వరంగా సంస్థలలోను పని చేస్తున్నారని ఈ ప్రాంత విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని, అది ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు. అలాగే తన జన్మదినోత్స వాన్ని పునస్కరించికొని బిసిఎన్ విద్యాసంస్థలో పనిచేస్తున్న 449 మంది బోధన, బోధనేతర సిబ్బందికి, ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల వంతున మొత్తం 22.5 కోట్ల రూపాయలకు గ్రూప్ ఇన్సూరెన్స్ యాక్సిస్ బ్యాంకు ద్వారా బి.సి నాగరాజ్ ప్రకటించారు.

ఈ సందర్భంగా బి.సి. నాగరాజ్‌ను సిబ్బంది గజమాలతో సన్మానించారు. కాగా రామకుప్పం మండలం, విజలాపురం కేజీబీవీ స్కూల్‌లో నూతనంగా నిర్మించిన భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగశాలకు సుమారు రూ.1.50 లక్షల విలువచేసే పర్నిచర్స్‌ను బి.సి.ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య సంస్థల అదినేత బి.సి.నాగరాజ్ అందచేశారు. విశిష్ట సేవలందించిన బి. సి. నాగరాజు కృషిని అభినందిస్తూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు తో లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా.ఎ.మహేష్ లయన్స్ క్లబ్ మెంటెర్ సెల్వం సత్కరించారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ చైర్మన్. ఎన్. సునీల్ రాజ్, సీఈఓ ఎన్. సాగరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్డా. ఎస్ .భాస్కరన్, ఆర్ డీ డైరెక్టర్ డా.జి.ఎన్. కోదండరామయ్య, లైబ్రేరియన్ డా.సి.జి శరవణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె. మాదవన్ కోఆర్డినేటర్ గంగాధరన్,పీ.ఆర్.ఓ ప్రవీణ్ కుమార్, పి. ఇ.ఎస్ బ్లడ్ బ్యాంకు ఆఫీసర్ డా. అర్చన,భాస్కరస్, ధనశేఖర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# ఫినేబుల్ టెక్నాలజీస్ సంస్థకు చెందిన ఇద్దరు ఉద్యోగుల అరెస్ట్

**- జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** సూళ్ళురుపేట పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ మహిళ బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నారు. తన అవసరాల నిమిత్తం ఫినేబుల్ టెక్నాలజీస్ హైదరాబాద్ బ్రాంచ్ నందు కొంత మొత్తం లోన్ తీసుకొని 05 వాయిదాలు కట్టి, 06వ వాయిదా కట్టడానికి కొంత ఆలస్యం అయింది. దీంతో ఫినేబుల్ టెక్నాలజీస్ కంపెనీకి చెందిన రికవరీ టీం వాళ్ళు ఆమెను బెదిరించి, ఆమె తల్లిని, సోదరుడిని కూడా అసభ్యకరంగా మాట్లాడి బెదిరించారు. బాధిత మహిళ యొక్క ఫొటోను అసభ్యకరంగా చేసి దానిని వాట్సఆఫ్‌లో బాధితురాలికి, ఆమె బందువులకి పంపించి లోన్ అమౌంట్ కట్టకుంటే ఆఫొటోను బాధితురాలి యొక్క కాంటాక్ట్స్ అందరికి పంపిస్తానని బెదిరించి, లోన్ అమోంట్‌ను కట్టించుకున్నారని జిల్లా ఎస్పీ యల్.సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో కేసు యొక్క వివరాలను ఎస్పీ వెల్లడించారు. బాధితురాలు సూళ్ళురుపేట పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తేది ఈనెల 24వ తేదీ సూళ్ళురుపేట పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తు చేపట్టి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఫినేబుల్ టెక్నాలజీస్ బ్రాంచ్ కలెక్షన్ టీం మేనేజర్ మరక భరత్ యాదవ్ కలెక్షన్ టీం మెంబెర్ పుటంసెట్టి రామకృష్ణను డిఎస్పీ జి.చెంచుబాబు పర్యవేక్షణలో సి.ఐ మురళీకృష్ణ అరెస్ట్ చేశారన్నారు. లోన్ అమోంట్ కోసం ఏదైనా NBFC (Non-Banking Financial Company గాని లేదా Loan Apps వాళ్ళు, వారి రికవరీ ఏజెంట్స్ ద్వారా కస్టమర్స్ ని బెదిరించి, భయపెట్టి అసభ్యకరముగా మెసేజ్ లు చేసి వారిని, వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే తప్పకుండా సదరు కంపెనీ యాజమాన్యాల మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి : మాజీ ఎమ్మెల్యే సునీల్

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పూతలపట్టు నియోజకవర్గం లో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కరెంట్ చార్జీల బాదుడు పై వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ లో నియోజకవర్గ వైసిపి ముఖ్య నేతలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కరెంట్ చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని ఈ ప్రభుత్వం వేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు వెంటనే పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.కరెంట్ చార్జీల పెంపును ఈ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో చార్జీల పెంపు ఉపసంహరించుకునే వరకు పోరాటం ఆగదని సునీల్ కుమార్ తెలిపారు అనంతరం విద్యుత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఏఈకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం లోని ఐదు మండలాల ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బోయకొండలో రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కార్య నిర్వాహణాధికారి, ఉపకమిషనర్ ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది. ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు, విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవనంలో సంప్రదించా ఈఓ తెలిపారు.

# ప్రత్యేక అలంకారంలో శ్రీ విరుపాక్షి మారెమ్మ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాత బస్టాండ్ సమీపాన ఉన్న శ్రీ విరుపాక్షి మారెమ్మ కుశుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి మూలవిరాటుకు పలురకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేసి. పసుపు, కుంకుమ, పుష్పమాలలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు.



## తిరుపతిలో హోరెత్తిన కరెంట్ పోరుబాట



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో వైసీపీ కరెంట్ పోరుబాట హోరెత్తింది. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం తిరుపతిలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూమన అభినయ్ నేతృత్వం లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పద్మావతిపురంలో భూమన కార్యాలయం నుంచి ఏపీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం వరకూ సాగింది. కరెంట్ చార్జీలు తగ్గించాలంటూ భారీగా పాల్గొన్న శ్రేణులు నినదించాయి. ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలను పెంచేది లేదని, అలాగే నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, వీలైతే చార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీల్ని నాయకులు గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రజానీకంపై భారం వేయడం దుర్మార్గమని విమర్శించారు. వెంటనే సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకుని, ప్రజలపై భారం లేకుండా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం పై ప్రచారం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జనవరి 5వ తేదీ విజయవాడలో జరుగే హైందవ శంఖారావం మహాసభకు మండలంలోని ప్రజలందరూ తరలి రావాలని రాష్ట్ర బీసీ ఫ్రంట్ ఉపాధ్యక్షులు గడదేశి వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దపంజాణి మండలంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. చలమంగళం, ముత్తుకూరు, లింగాపురం, బట్టందొడ్డి, మాదనపల్లి, పెద్దారికుంట, పెద్దపంజాణి పంచాయితీలలోని గ్రామాల్లో ప్రచారం చేస్తూ స్టిక్కర్లు అతికించి కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి, డాక్టర్ నక్క రామచంద్రయ్య,పగడాల ప్రభాకర్ సమరత ఫౌండేషన్ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, బెరబల్లి గిరి,కే చరణ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 23 మంది అభ్యర్థుల ఎంపిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో విక్రమ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 23 అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపియ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సిడాప్, డిఆర్‌డిఏ సంయుక్త ఆధ్వర్యం లో పట్టణం విక్రమ్ డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ కె.మునిలక్ష్మి, ప్రిన్సిపల్ వి.పట్టాభిలు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఇటువంటి జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాకు వివిధ రంగాలకు చెందిన 4 బహుళ జాతీయ కంపెనీల హెచ్.ఆర్. ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు చేసి అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. ఇందులో భాగంగా జాబ్‌మేళాకు 40 మంది యువతీ యువకులు వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూకు హాజరుకాగా, 23 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్‌లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.ఈశ్వరమ్మ, నోడల్ ఆఫీసర్ ఎస్.కె.ఖదీర్, కామర్స్ హెచ్‌ఓడి డాక్టర్ ఎస్.సుధాకర్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎన్.లక్ష్మీమోహన్, ఇఎస్‌సి కోఆర్డినేటర్ పి.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ సైడ్ చేయడమే ది పీఎంపీల లక్ష్యం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని ఆర్ వి ఎస్ టవర్స్ నందు ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డాక్టర్ జనార్దన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలమనేరు అర్బన్ ఎస్ఐ స్వర్ణలత, ఆర్తో డాక్టర్ నాగరాజు, చిత్తూరు జిల్లా మీడియా ఫెడరేషన్ అధ్యక్షులు బాలాజీ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్సై స్వర్ణలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు సేవ చేయడమే ది పీఎంపీల అసోసియేషన్ సేవలుముఖ్యమన్నారు. ఇందులోవచ్చిన రోగులకుఫస్ట్ సైడ్ ప్రథమ చికిత్స చేసి అనంతరం వారిని ప్రభుత్వ ఆసుపత్రులకుపంపించడమే వారి ముఖ్య ఉద్దేశం అన్నారు. చిత్తూరు జిల్లా మీడియా ఫెడరేషన్ అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ ది పీఎంపీ అసోసియేషన్ వారికి ఎలాంటి సమస్యలు ఉన్న తానుముందుండి పరిష్కరిస్తానన్నారు. డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ తాము గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు చేయడమే మా లక్ష్యం అన్నారు. మన పి.ఎం.పి డాక్టర్లందరూ ఐక్యమత్యంతో ఉంటేనే ఏదైనా సాధించగలమని తెలిపారు. అనంతరం ఆర్తో డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ డాక్టర్లు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.అనంతరం డాక్టర్ వాసు పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం ఎస్సై స్వర్ణలతను పూల హారం వేసి శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బాలాజీ యాదవ్ ను కూడా శాలువా కప్పిపూల ఆహారం వేసి సన్మానించారు.

## నాయుడుపేట లో పట్టపగలే నగదు చోరీ

నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్: మండలంలోని గొట్టుప్రోలు వద్దుపాలెం గ్రామానికి చెందిన మల్లెల పాలెమ్మ వద్ద నుంచి 2.82 లక్షల నగదును గుర్తుతెలియని దుండగులు అపహరించుకు వెళ్లిన సంఘటన నాయుడుపేటలోని బజారు వీధిలో చోటు చేసుకుంది. పాలెమ్మ బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టిన నగదు సంచిలో ఉంచుకొని బజార్లో వస్తువులు కొనుగోలు చేస్తున్న క్రమంలో సంచిలో ఉన్న రూ 2.83లక్షల నగదును అపహరించుకు వెళ్లారు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సిసి కెమెరాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధ్య తరగతి వర్గాలపై పన్నుల వాత

**- పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** దేశంలో ప్రజలపై ప్రభుత్వం విధించే పన్నులకు అడ్డూ అదుపూ ఉండడం లేదని ఏపీ ఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా వేతన జీవులను నిర్దాక్షిణ్యంగా రకరకాల పన్నుల రూపేణా నలిపేస్తున్నారని తెలిపారు. ఆదాయపు పన్ను 5 శాతం నుండి గరిష్ఠంగా 30 శాతం వసూలు చేస్తున్నా ఆ పన్ను చెల్లించి పోగా మిగిలిన ఆదాయం నుండి చేసే ఖర్చులపై జీఎస్‌టి రూపంలో మరో 5 శాతం నుండి 28 శాతం వరకు వసూలు చేస్తూ పని చేసుకొని బ్రతికే మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోని 175 దేశాలతో పోల్చితే మొదటి స్థానంలో అత్యధిక పన్నులు మన దేశంలోనే ఉన్నాయని కానీ కనీసం నాణ్యమైన విద్య వైద్యం కూడా సేవల రూపంలో తిరిగి అందడం లేదన్నారు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలు మండుతున్నా ఉద్యోగులకు 6 నెలలకోసారి ఇవ్వాల్సిన కరువు భత్యం కూడా మంజూరు చేయక పోవడం దారుణమన్నారు. ఆఖరుకు పిల్లలు ఇష్టంగా తినే పాప్ కార్న్ మీద ప్రజలు జీవించడాని కోసం తినే రొట్టెలు పోరాటల మీద కూడా నిర్దాక్షిణ్యంగా 5 నుండి 18 శాతం వరకు పన్ను విధించడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ముగ్గురు వ్యక్తులు హోటల్ కి వెళ్లి టిఫిన్ చేస్తే నలుగురు వ్యక్తులకు బిల్లు చెల్లించాల్సి వస్తోందని ఆ కనిపించని నాలుగో వ్యక్తి ప్రభుత్వమే అని తెలిపారు. వ్యవస్థలను డబ్బు అధికార బలంతో స్వార్థానికి ఉపయోగించుకుంటున్న వర్గాలు మాత్రమే స్వేచ్ఛా జీవితాలు అనుభవిస్తున్నారని సాధారణ మధ్యతరగతి వర్గాలు సంపాదనలో సింహభాగం ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని ఎన్జీఓ హోం నందు జరిగిన ఉద్యోగుల సమావేశంలో ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రజా వ్యతిరేకత రాక మునుపే దేశంలో పన్నుల విధానాన్ని హేతుబద్ధం చేయాల్సిన భాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.

## మామిడి రైతులు పంటకు బీమా చేసుకోండి



**పెనుమూరు, మేజర్ న్యూస్:** మామిడి పంటకు బీమా చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పులిగుండు వద్ద ఉన్న పులిగుంటేశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మామిడి ఇతర ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మామిడి రైతు ఎకరానికి 1750 రూపాయలు చెల్లించి భీమా చేసుకుంటే మంచిదని ఆయన సూచించారు. ఈ నెలాఖరు వరకు భీమా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతు ఒకటి రెండు ఎకరాలు బీమా చేసుకుంటే ప్రయోజనం ఉంటుందని తెలియజేశారు. అనంతరం మామిడిలో దిగుబడి రాబడి సాధించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను మెళకువలను ఆయన విశదీకరించారు. వాతావరణ పరిస్థితులను బట్టి మామిడిలో వస్తున్న తెగుళ్లు ,పురుగుల నివారణకు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఖాదీ బోర్డు అధికారి ప్రసాద్ ఖాదీ బోర్డు ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి ముఖ్యంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పులుగుటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ పసఫల హరికృష్ణా రెడ్డి, సీఈవో చందన, పెనుమూరు రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ జగన్నాథరెడ్డి, జ్ఞాన శేఖర్ ,సంధ్య, ఝాన్సీ, సుప్రియ, తిరుపతి ఆకాశవాణి అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి ఆకాశవాణి కేంద్రం అధికారులు రికార్డు చేసి ప్రసారం చేయనున్నారు.

## ఇల్లుకూరుపాడులో రెవెన్యూ సదస్సు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇల్లుకూరుపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోట తహసిల్దార్ మాట్లాడుతూ ఆ గ్రామంలో ఉన్నటువంటి ఇంటి పట్టాకు సంబంధించిన ఏమైనా ఇబ్బందులు ఉన్న భూముల లీజుకు సంబంధించిన ఏమైనా ఇబ్బందులు ఉన్న , పాస్ బుక్కుల్లో ఏమైనా అచ్చుతప్పులు ఉన్న ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని ఆ గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవరం వీఆర్వో శ్రీనివాసులు మాట్లాడుతూ 26 అర్జీలు లిఖితపూర్వకంగా ఇచ్చారని అందులో ఎక్కువ శాతం ఇంటి పట్టాకు సంబంధించిన వే ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోట తహసిల్దార్, ఆర్ఐ మధులత, మండల సర్వేయర్ గోపి రెడ్డి, వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలం కేంద్రమైన పెనుమూరులో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. రైతుల సమస్యలు పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలు పెట్టి రైతుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపినట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు కూడ రైతులు ఇచ్చిన పిర్యాదులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సదస్సులో సమస్యలపై అర్జీలు అందాయని కార్యక్రమంలో వీఆర్వో రవి, మండల సర్వేయర్ చిరంజీవి, వీఆర్ఏ రాణమ్మ, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## దేశమ్మ అమ్మవారి వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి దేశమ్మ దేవస్థానం, టీఆర్. కండ్రిగలో స్వయంభుగా వెలిసి ఉన్న నేత్రప్రదాయని శ్రీ దేశమ్మ తల్లి 2025 సంవత్సరం వార్షిక క్యా లెండర్ అవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఉత్సవ కమిటీ సభ్యులు మదన్ కుమార్ వెంకటాచలం చౌదరి దాతలు ఆనంద రెడ్డి, శంకర్ హరి లిఅమ్మవారి సేవలో భాగంగా గుణశేఖర్,జ్యోతి నాయుడు, కృష్ణా రెడ్డి, దుర్వాసులు నాయుడు, రాజా, వెంకటాచలం, సుబ్బయ్య, మనీ, వెంకటేశు,రజనీ కుమార్, కృష్ణ, నీలకంఠం, చెంచయ్య దేవస్థాన సిబ్బంది మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలో విద్యార్థినికి బంగారు పతకం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని ది స్కూల్ 8వ తరగతి విద్యార్థిని కె.లోహితా రెడ్డి రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలో బంగారు పతకాన్ని సాధించిన్నట్లు పివిఆర్ గ్రూపు డైరక్టర్ ముకుందరావు జె.పవార్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన అంతర్ జిల్లాలు విలువిద్య పోటీలో రాష్ట్రస్థాయి పతకాన్ని సాధించి, జనవరి నెల 5వతేది జైపూర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కె.లోహితా రెడ్డిని ది స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కామి వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. తిరుపతి జిల్లా మాజీ వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ భాష ఉన్నం వాసు నాయుడు కే చంద్రయ్య నాయుడు. హరి నాయుడు. వయ్యాల కృష్ణారెడ్డి. పసల కిష్టయ్య మహిళా నాయకురాలు సునీత సింగ్. దూదేకుల సంఘ అధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు పై నిరసన ర్యాలీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పార్టీ ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీల బాదుడుపై పోరుబాట కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి స్థానిక ప్రైవేట్ బస్టాండ్‌లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రంఅందజేశారు ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో వచ్చిన ఆరు నెలలకే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 15 వేల కోట్ల రూపాయలు భారం మోపారని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు...



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. తిరుపతిలోని ఎస్ పి జే ఎన్ హై స్కూల్ నందు సుమారు 300 మంది విద్యార్థులకు డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ జయ ప్రసాద్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ తేజోవతి ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో బాలాజీ, ఎంఈఓ భాస్కర్ నాయక్ విచ్చేసి మాట్లాడుతూ మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో భాగంగా ఎస్ పి. జె. హై స్కూల్ నందు రెండవసారి ఉచిత వైద్య శిబిరం పెట్టడం చాలా ఆనందంగా ఉన్నారు. విద్యార్థులకు డెంటల్, స్కిన్ కు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మబ్బు సూర్యనారాయణ రెడ్డి, మాస్టర్ మునిశేఖర్, డాక్టర్ తేజోవతి, జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిశిత పరిశీలన నూతన ఆవిష్కరణలకు తొలి మెట్టు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే నిశిత పరిశీలనతో నూతన ఆవిష్కరణలకు సోపానంగా చేసుకోవాలని డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో వాక్సినేషన్లు పెన్సిలీన్, రాబిస్ ఆవిష్కర్త ఫాదర్ ఆఫ్ మైక్రో బయాలజీ లూయీ పాశ్చర్ జయంతి నిర్వహించారు. సాధారణ ప్రొఫెసర్ గా ఉండి జీవితంలో కలరా,మశూచి సోకి కోల్పోయిన తన కుమారులను తలుచుకుంటూ కూర్చోకుండా వాటి నుండి ప్రపంచాన్ని కాపాడిన విధానాన్ని సైన్స్ ఉపాధ్యాయులు రాములు,డిల్లి బాబు విద్యార్థులకు వివరించారు.శాస్త్ర వేత్తల జీవిత విశేషాలు, ఆవిష్కరణలకు సంబంధించిన కృషిని విద్యార్థులకు తెలియజేస్తే ఎన్నో నూతన ఆవిష్కరణలు సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిత,మాలతి,సుబ్రమణ్యం రెడ్డి,డిల్లి బాబు,తిరుమల రాజు,చిన్నయ్య చెట్టి,రాములు,రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



కార్వేటినగరం మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటినగరం మండల డి ఎం పురం పంచాయతీ గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులో 10 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తసిల్దార్ త్యాగరాజు, మండల సర్వేర్ బాబు, ఆర్ ఐ కిరణ్ కుమార్, సబ్ రిజిస్టర్ సత్యప్రసాద్, అనుబంధ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇపించండి



నగరి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు వంట కార్మికులకు స్కూలు అయలకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇప్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నగరికి చిత్తూరు నుంచి డీఈఓ వచ్చిన సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చిత్తూరు నుంచి నగరిని పర్యవేక్షించడానికి వచ్చిన డిఈఓని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఏఐటియుసి నగరి అధ్యక్షులు వేలన్ నాయకుల రాజేంద్ర కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంట కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలును,మరియు ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు అయమ్మలకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇప్పించాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాలు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని స్థానిక ఎంఈఓ వాళ్లకు చెప్పి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అనంతరం డిఈ ఓ మాట్లాడుతూ మీరు మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను కచ్చితంగా మాట్లాడించి పరిష్కరిస్తామని జీతాలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

## బయో వేస్ట్ ఫ్యాక్టరీని గ్రామాలకు దూరంగా తరలించండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు పేట సమీపంలోని రాజానగర్‌లోని బయో వేస్ట్ ఫ్యాక్టరీని గ్రామాలకు దూరంగా తరలించాలని రాయలచెరువు సర్పంచ్ మురగయ్య గ్రామస్తులతో కలసి తాసిల్దార్ వెంకటరమణ కు శుక్రవారం రెవెన్యూ సదస్సులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్నింగ్ పరిశ్రమలో పనిచేసే సిబ్బంది వ్యర్థాలను కాల్చకుండా భూమిలో పాతి పెట్టడం ద్వారా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు. పరిశ్రమ నుంచి వచ్చే పొగ, మసి వలన మామిడి, జామ, అల్లనేరేడు మొక్కలపై చేరి పంటలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అటు వైపు నుంచి వచ్చే కలుషిత నీరు రాయల చెరువులో చేరి రాయలచెరువు జలాలు పడవుతున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు నియోజకవర్గంలోనే ఉద్యోగ అవకాశాలు

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**: కూటమి ప్రభుత్వం హయాంలో రాను న్న రోజుల్లో చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, చిత్తూరులో చదివే యువతకు చిత్తూరులోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సావిత్రమ్మ కళాశాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన యువతకు నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రెండేళ్లలో చిత్తూరు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసినప్పుడు చిత్తూరుకు కంపెనీలు కేటాయించాలని కోరినట్లు చెప్పారు. చిత్తూరు నలువైపులా జాతీయ రహదారులు, ఎక్స్ ప్రెస్ హైవేలు, చెన్నై - బెంగళూరు బుల్లెట్ ట్రైన్లు వస్తున్నాయని ఈ పరిస్థితుల్లో చిత్తూరుకు కంపెనీలు కేటాయించి అభివృద్ధి చేస్తే స్థానిక యువత బెంగళూరు, చెన్నై వంటి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందుతారని వివరించినట్లు చెప్పారు. చిత్తూరులో ఇండస్ట్రియల్ లాజిస్టిక్ పార్క్ పెట్టాలని కోరినట్లు చెప్పారు. ఇదే సమయంలో అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త కొండా నాగేంద్రతో కలిసి న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలో బెంగళూరు తరహాలో టెక్ పార్క్, మాల్స్ వంటివి నిర్మిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా క్యాంపస్ ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయిన విద్యార్థినిలుకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, అధ్యాపకులు ఉషారాణి, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని వేధింపుల కేసులో ప్రొఫెసర్ అరెస్ట్

**- వేంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఘటన**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీవెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీలో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి అనంతపురం జిల్లాకు చెందిన మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన చేశారని, క్లాస్ రూమ్‌లో ఒంటరిగా ఉన్న విద్యార్థిని సెక్సువల్‌గా వేధింపులకు గురిచేసిన ప్రొఫెసర్ ఉమామహేష్. విద్యార్థిని వేధించిన విషయం తల్లిదండ్రులకు తెలపడంతో రూరల్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు ,తిరుపతి రూరల్ సిఐ చిన్న గోవిందు.తన సిబ్బందితో వెళ్లి యూనివర్సిటీ ఫ్లై ఓవర్ వద్ద ఉన్న ఉమా మహేష్‌ను అరెస్టు చేశారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలపై వైకాపా నిరసన

**- కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** విద్యుత్ చార్జీల పెంపు పై వైఎస్ఆర్సిపి పోరు బాట కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ భరత్ ఆద్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం కుప్పం పట్టణంలోని వైసీఆర్ విగ్రహం నుండి పార్టీ శ్రేణులు ,రైతులు ప్రజలుతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్ళి రెస్కో కార్యాలయం చేరుకొని రెస్కో ఎండీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై మోపిన కోట్ల భారాన్ని ఉపసంహరించుకునే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగుతుందని అన్నారు. కూటమి పార్టీల మాయమాటలు నమ్మి అధికారం ఇచ్చిన ప్రజల పై దుర్మార్గంగా విద్యుత్ ఛార్జీల రూపంలో పెనుభారం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీస్, కౌన్సిలర్ మణి, ఎన్టీఆర్ కాలనీ మోహన్, భాగ్యరాజ్ , ఈశ్వర్, బాబు రెడ్డి, మురుగేష్ , బుల్లెట్ కోదండపాణి, అప్పు మరియు కుప్పం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్ ...

### హాస్టల్ విద్యార్థులచే సొంతింటి పనిపై ఉన్నతాధి కారుల విచారణ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లోగల బిసి హాస్టల్‌కు వెళ్ళడానికి దారిలేదు. వర్షం పడితే దారిపొడవునా బురదనీరు ప్రవహిస్తోంది. దీని పై ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితము లేదు ఆనాడు బాల సిద్దప్ప ఎంతో ఉన్నతా భావంతో బిసి హాస్టల్ కట్టుకోవడానికి స్థలం దానంగా ఇవ్వడం జరిగింది. ఈ స్థలానికి దారి సమస్య గుదిబండగా మారినది. అంతే కాకుండా ఈ మధ్య అక్కడ పనిచేస్తున్నటువంటి శాంతమ్మ వాళ్ళ ఇంటివద్ద కు వెళ్ళిన హాస్టల్ విద్యార్థులు అక్కడే నిర్మాణంలో గల గంగమ్మ దేవాలయంకు ఇసుకను కొంత మోయడం జరిగింది. దానిని అక్కడే గల కొందరు మీడియా దృష్టికి తీసుకొని వెళ్ళడం, ఈ కథనాలు పత్రికలలో రావడం, వీటిపైన కడప నుండి బిసి వెల్ఫేర్ అధికారి జగ్గయ్య విచారణకు రావడం జరిగింది. ఈ విచారణలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకుంటామని వార్డెన్ వెంకట్రమణ, వంటమనిషి శాంతమ్మ, వాచ్‌మెన్ దాములు తెలిజేశారు. అంతే కాకుండా హాస్టల్‌కు దారి సమస్యపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆయన తెలియజేశారు.



## రెవెన్యూ సదస్సుకు 16 ఫిర్యాదులు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు డిప్యూటీ తహశిల్దార్ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహశిల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని, రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 16 ఫిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం నాయకులు వినోద్ రెడ్ఢి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి, మండల సర్వేయర్ గుణశేఖర్, విఆర్ఓ లు శ్రీజ, ఈశ్వరయ్య, వెంకట్రమణ, రవినాయక్, విజయకుమార్ రెడ్డి,శ్రీజ, మంజుల, రెడ్డెప్ప, జ్యోతి, సుప్రియ, సుగుణమ్మ, యశోధ, సర్వేయర్లు, మణి, మోహన్ సిబ్బంది, దేవాదాయ శాఖ,అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో కట్టుదిట్టమైన భారీ పోలీసు బందో బస్తు

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**ప్రతి భక్తునికి వినాయకస్వామి వారి దర్శన భాగ్యం**

**పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీ మోహన్**



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో 2025 నూతన ఆంగ్ల సంవత్సరం పర్వదినాన్ని పురస్కరించుకొని పలు శాఖ అధికార్లు సమాన్యాయంతో విధులు నిర్వహించి ఆలయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా సంతృప్తిస్థాయిలో స్వామి వారి దర్శన భాగ్యం కల్పించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలునిచ్చారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సరం సంధర్భంగా స్వామి వారి సందర్శనార్ధం వివిధ సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు ఏర్పాట్లు, వసతులపై కాణిపాకం దేవస్థానం పరిపాలన సమావేశం మందిరంలో చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ ,ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ లు వివిధ శాఖ అధికార్లుతో సమిక్ష సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్లనూతన సంవత్సరంను పురస్కరించుకొని స్వామి వారి దర్శనానికి భక్తులు అధికంగా వస్తారని, దర్శనార్థం విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సంబందిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు, మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, విద్యుత్ అలంకరణ, మెడికల్ క్యాంప్ ఏర్పాట్లుకు సంబందించి వారి శాఖా పరిదిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా విచ్చేయు భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విదంగా చర్యలు చేపట్టామని, దర్శనార్థం వచ్చిన భక్తులకు ఏదైనా ఇబ్బంది వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, ఆర్‌డిఓ, సమన్వయ అధికారిని నియమించామన్నారు. పంచాయతీలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు అధనంగా సిబ్బందిని నియమించి మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని పంచాయతీ అధికారులను, అగ్నిమాపక శాఖకు సంబందించి వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యారోగ్య శాఖ వారు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి అవసరమైన మందులను, అంబులెన్సును అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే ఎస్పి మణికంఠ చందోలు మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసుకోవాలని, క్యూలైన్ల నిర్వహణ పక్కాగా ఉండాలని, చంటిపిల్లలకు, సీనియర్ సిటిజన్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనఏర్పాట్లు చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని, కంట్రోల్ రూమ్ నందు వివిద శాఖలకు సంబందించిన సిబ్బందిని విడతల వారీగా విదులకు కేటాయింపు చేయాలని తెలిపారు. పూతలపట్టు శాసనసభ్యులు మాట్లాడుతూ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనార్థం ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకొని విచ్చేయు భక్తులకు వసతి, సదుపాయాలతో పాటుగా సంతృప్తికరమైన దర్శనం కలిగించాలనే ఉద్దేశంతో తగు ప్రణాళికలను సిద్ధం చేసుకొని అమలు చేస్తామని తెలిపారు. సుమారుగా 60 నుంచి 70 వేల మందికి పైగా భక్తులు వచ్చే అంచనా ఉందని, వారికి చేయాల్సిన సౌకర్యాలపై పరిశీలించి, క్షుణ్ణంగా చర్చించామన్నారు. జనవరి 1వ తేదీ తెల్లవారు జామున ఉభయదారుల దర్శనానంతరం ప్రారంభమై రాత్రి 10గంటల వరకు దర్శనం ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ సమావేశం ప్రారంభానికి ముందుగా భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కి సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, రవీంద్ర బాబు, దనుంజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్య సేకరణ కేంద్రాలు ప్రారంభించుటకు చర్యలు

**జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఈ సంవత్సరం అనగా 2024-25 ఖరీఫ్ పంట కాలంలో జిల్లాలో మొత్తం 89615 హెక్టార్లలో 5,60,093 టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ వారు నివేదిక ఇచ్చియున్నారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఈ పంట కాలంలో జిల్లాలో ధాన్య సేకరణ కేంద్రాలు ప్రారంభించుటకు చర్యలు తెసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం వారు 2024-25 పంటకాలానికి కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ



రకం ధాన్యానికి క్వింటాలు ఒక్కింటికి రూ.2320 సాదారణ రకం ధాన్యానికి క్వింటాలు రూ.2300గా నిర్ణయించబడినది. శుక్రవారం జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్ల సంసిద్ధత గురించి జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సభ్యులైన, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా పౌరసరఫరాల సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ, అగ్రికల్చరల్ మార్కెటింగ్, జిల్లా కో-ఆపరేటివ్ సంస్థ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ నుండి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో జిల్లా వ్యవసాయ శాఖ, అగ్రికల్చరల్ వారిని ధాన్యం కోతలు చేయడానికి అనగా జనవరి 3వ వారానికి పూర్తిచేయాలని ఆదేశించారు.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యం విక్రయించే దుస్థితి ఏ ఒక్క రైతుకు రాకుండా అన్ని చర్యలు తీసుకొనవలసినదిగా సంబంధిత శాఖల వారికి సూచించడం జరిగినది. అంతేగాక ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ప్రకటించిన విధానాలను అనుసరించి ధాన్యం విక్రయించుకొనుటలో రైతులకు వివిధ స్థాయిలో ఏర్పడి అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ఏర్పాట్లు చేయవలసిందిగా సూచించారు మరియు అగ్రికల్చరల్ వారిని ధాన్యముకు సంబంధించి తేమ శాతం, నాణ్యతా ప్రమాణాల గురించి రైతులకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు అంతేకాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గోతాలు, కూలీలు ధాన్యం రవాణా నాణ్యతా విశ్లేషణకు అవసరమైన సామాగ్రి మొదలైన వాటిని ముందుగానే ఏర్పాటు చేసుకోమన్నారు. ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసుకోమన్నారు కొనుగోలు సిబందిని జిల్లా కో-ఆపరేటివ్ సంస్థ వారి ద్వారా నియమించుకోమన్నారు. ఏదశలో కూడా ఎటువంటి అవాంతరాలు ఎదురుపడకుండా తగిన చర్యలు తిసుకోవలసినదిగా సూచించారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించే వారి



కోసం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషన్లు, ఏ.సి రిపేరు, గీజర్‌రిపేరు, టీవీ రిపేరు, రెఫ్రిజిరేటర్ రిపేరు, వాషింగ్ మెషిన్ రిపేరు చేసే వారు, బ్యూటిషన్ (పురుషులు, స్త్రీలు), మొదలగు సేవలు అందించే వారికి, నైపుణ్యభివృద్ధి ద్వారా శిక్షణిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌తో పాటు, హెూమ్ ట్రైయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా వీరిని ONBOARD చేయుట ద్వారా జీవనోపాధి కల్పిస్తామన్నారు. కావున పైన తెలిపిన సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు 27/12/2024 నుండి 30/12/2024 తిరుపతి మున్సిపాలిటీలో మెప్మా కార్యాలయంను సంప్రదించాలన్నారు. వివరాలకు 86396 47655, 8639649420 చేయాలన్నారు. రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జిరాక్స్ జాతపరచాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు.

# యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకంతో జరిగే అనర్ధాలపై తద్వారా వారి భవిష్యత్తులో ఎదుర్కొనే ఆరోగ్య, చట్టపరమైన ఇబ్బందులకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు కలెక్టర్, ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి నార్కోటిక్ కమిటీ సమావేశం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లతో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి పట్టు కొమ్మలైన యువతను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద కలదని, ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకుబానిసై ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు చట్ట పరంగా కూడా అనేక సమస్యలను ఎదుర్కొనే విధంగా దాని ఊబి లోకి వెళ్లిపోతున్నారని దీని నియంత్రించాల్సిన బాధ్యత మనందరి మీద కలదన్నారు. చదువు కునే విద్యార్థులు ఇంటి లో కంటే ఎక్కువ సమయం కళాశాలలోనే ఉంటారని విద్యార్థుల ప్రవర్తన వారి నడవడిక పై లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్‌లు నిఘా ఉంచాలని ఆదేశించారు. పాఠాలు చెప్పడమే మా పని అని కాకుండా వారి భవిష్యత్తును దేశానికి ఉపయోగపడేలా తీర్చి దిద్దాల్సిన బాధ్యత కూడా లెక్చరర్లు ప్రిన్సిపాళ్లపై కలదని హితవు పలికారు.



మత్తు పదార్థాలకు బానిసై లేదా వాటిని సరఫరా చేస్తున్నట్లు ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసు వారికి తెలపాలని దీనిని రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలలో తల్లి దండ్రుల సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల యొక్క ప్రవర్తనకు సంబంధించిన అంశాలను కూడా వారి తల్లి దండ్రులకు తెలియజేయడం తద్వారా వారి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దడంలో మీ పాత్ర కీలకమన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కళాశాలలో వివిధ కళాశాల నిర్వహణకు సంబంధించి అభి వృద్ధికి వివిధ బృందాలు పనిచేస్తాయని, అలాగే మత్తు పదార్థాలకు బానిసలైతే వారు ఎదుర్కొనే సమస్యలకు సంబం ధించి అవగాహన పెంచేలా బృందాలను ఏర్పాటు చేసుకొని పనిచేయాలన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కలదని లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందివ్వాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన విద్యా ర్థులను జైలుకు పంపకుండా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి జీవి తాన్ని మంచి మార్గంలో వెళ్లేలా కృషి చేస్తామన్నారు. మత్తు పదార్థాలను సేవించనప్పటికీ వాటిని సరఫరా కూడా చట్టరీత్యా నేరమని ఇటు వంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందనన్నారు. డ్రగ్స్ సరఫరాకి సంబంధించి ఇప్పటివరకు 177కేసులననమోదు చేశామని, వివిధ మార్గాలలో మత్తు పదార్థాలను రవాణా చేయడం జరుగుతున్నదని, ఇందుకు సంబంధించి ప్రజలకు ఎటువంటి సమాచారం ఉన్న పోలీసుల వారికి తెలియజేయాలన్నారు. 18 సంవత్సరాల లోపు ఉన్నవారు కాలేజీలకు బైకులో హెల్మెట్ లేకుండా రావడం జరుగుతున్నదని, దీనిని ప్రిన్సిపాళ్లు నియంత్రించాలన్నారు. మత్తు పదార్థాలతో పాటు ఎలక్ట్రానిక్ సిగరెట్లు వాడకం కూడా కలదని ఇది చాలా ప్రమాదకరమని తెలిపారు. 18 సంవత్సరాల లోపు ఉన్నవారు కాలేజీలకు బైకు లో హెల్మెట్ లేకుండా రావడం జరుగుతున్నదని, దీనిని ప్రిన్సిపాల్‌లు నియంత్రించాలని హెల్మెట్ దారణపై అవగాహన పెంచాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి డి సి హెచ్ ఎస్ డాక్టర్ ప్రభావతి ఆర్ఐఓ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## దేవస్థానం గర్భగుడిలో రాత్రి అపరచిత మహిళ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకకొండ గంగమ్మ సన్నిధి లో మంగళవారం రాత్రి ఒక అపరిచిత మహిళ రాత్రి దేవస్థాన గర్భాలయం ఎదురుగా వున్న పోతురాజు వద్ద గల క్యూ లైన్ కింద వున్న సంఘటన విషయమై ఆ రోజు విధులను నిర్వర్తించు ఆరుగురు సిబ్బందికి అపరాధం కింద ఒక్కొక్కరికి గోశాల నిర్వహణకు ఐదువందల చొప్పున మొత్తము మూడువేలు రూపాయలు కట్టించారు. ఇలాంటి సంఘటన దేవస్థానం నందు మొదటిసారి జరిగినందున మొదటి తప్పుగా భావించి నైట్ సెక్యూరిటీ విధుల నుండి మార్పు చేశారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే విధుల నుండి తొలగించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలియజేశారు. ఇకపై సిబ్బంది తమ తమ విధుల యందు వారికి కేటాయించిన సమయానికి, స్థలంలో వుండకపోయిన, యూనిఫాం ధరించకపోతే రెగ్యులర్ సిబ్బందికి వెయ్యి రూపాయలు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదువందలు జరిమానా విధించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు ఉప కమీషనరు ఏకాంబరం తెలియజేశారు.

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దామోదరం సేవలు మరువలేనిది

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్ మండలం పాదిరి కుప్పం పంచాయతీలో ఉన్న జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక సన ఉపాధ్యాయులు దామోదరం సేవలు మరువలేని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుప్రసన్న అన్నారు. కార్వేటినగరం మండలం పాదిరి కుప్పం ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వృత్తిలో సుమారు 37 సంవత్సరాలు పనిచేసి. ఈనెల 31వ తేదీన పదవీ విరమణ చేయు సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సుప్రసన్న మాట్లాడుతూ వృత్తిపట్ల గౌరవం, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయడం మొదలైన లక్షణాలు గల దామోదరం సారు అందరికీ ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం వెదురుకుప్పం ఎస్ఆర్ పురం పాలసముద్రం మండలాల నుండి సుమారు 200 మంది ఉపాధ్యాయులు హాజరై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురుమూర్తి, జ్యోతి ,ఢిల్లీ బాబు ,ఎల్లయ్య, పుష్పలత ,మునికృష్ణయ్య మరియు వివిధ సంఘాల నాయకులు ,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## గొప్ప ఆర్థిక వేత్త డా మన్మోహన్ సింగ్. మరణానికి సంతాపం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ ఆర్థిక వ్యవస్థలో డా. మన్మోహన్ సింగ్ పెను మార్పులను తీసుకొని వచ్చారని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డా. చంద్రప్ప అన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు మన్మోహన్ సింగ్ బలమైన పునాదులు వేశారని ఆయన గుర్తు చేశారు. భారతదేశ ప్రధానమంత్రిగా 2004 నుండి 2014 వరకు విశిష్టమైన సేవలను అందించారని ఆయన కొనియాడారు. పీవీ నరసింహా రావు ప్రభుత్వంలో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరించి అనేక ఆర్థిక సంస్కరణలను తెరపైకి తెచ్చి ఆ సంస్కరణలు విజయవంతం అయ్యేలా కృషి చేశారని చంద్రప్ప తెలిపారు. అర్థశాస్త్రంలో విద్యను అభ్యసించిన ఆయన ఆర్థిక పరమైన విధానాలలో గొప్ప మార్పులను తీసుకోని వచ్చారని ఆయన అన్నారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను భారతీయ సమాజం నిరంతరం గుర్తిస్తుందని డా. చంద్రప్ప అన్నారు. రాజనీతిజ్ఞుడిగా ఆర్థికవేత్తగా మన్మోహన్ సింగ్ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని ఆయన వ్యాఖ్యానించారు. 1960 వ సంవత్సరంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో భారత్ ఎగుమతుల సామర్థ్యంపై పీ. హెచ్. డీ ని పూర్తి చేసి ఆర్థిక అంశాలలో తనకున్న అనుభవాన్ని, సామర్థ్యాన్ని బహిర్గతం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అని చంద్రప్ప స్పష్టం చేశారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కె.యం .పురం పంచాయతి, పరిధిలో ఉన్న గొల్లకండ్రిగ, గ్రామానికి చెందిన కీ.శే..మునిరత్నం. 27 వర్ధంతి సందర్భంగా అతని సతీమణి, భారతి ,పెద్ద కుమారుడు కె.కిషోర్ యాదవ్, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కోడలు.శైలజ మనవరాలు ముక్త శ్రీ,, మనవడు ,దీక్షిత్ యాదవ్, ధీరజ్ సాయి, మీరు కుటుంబ సమేతంగా వృద్ధాశ్రమ నందు అన్నదానం పండ్లు స్వీట్లు ఏర్పాటు చేయడం జరిగినది.

## కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయకున్ని కోల్పోయింది

**- కాంగ్రెస్ పార్టీ నేత తలపామోదర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ప్రధాని దేశ ఆర్థిక సంస్కరణలు రూపశిల్పి డా మన్మోహన్ సింగ్ కి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని. ఆర్బిఐ గవర్నర్ గా దేశ ఆర్థిక మంత్రిగా భారతదేశ ప్రధానమంత్రిగా ఆయన తీసుకొచ్చినటువంటి సంస్కరణలను కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడిగా మచ్చలేని నాయకుడిగా ఆయన దేశానికి చేసినటువంటి సేవలు స్మరించుకుంటూ ఆయన స్మృతులను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినా హామీలకు ఎక్కడ చంద్రబాబు నాయుడు

**- వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి**
**పి.యన్.నాగరాజు మండిపాటు**



**వి.కోట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలల్లో రెండుసార్లు విద్యుత్ చార్జీల మోత... షూరిటీలకు గ్యారెంటీ ఏది బాబు...సూపర్ సిక్స్ హామీలకు తూట్లు పొడిచి.. కరెంట్ చార్జీల మోత మోగించిన కూటమి సర్కార్...విద్యుత్ శాఖ సంక్షోభంలో కూరుకుపోవడానికి ప్రధాన కారణం చంద్రబాబే... నిత్యా వసర వస్తువుల నుంచి మద్యం వరకు అన్ని రేట్లు పెరిగాయి... ఎన్నికల్లో సంపదను సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ప్రజల సంపదను ఆవిరి చేస్తున్నారని...సంక్షేమ పథకాలు రాక పోవడంతో కుటుంబ ఆదాయం పడిపోయిందని,అప్పులు పెరగడంతో కాల్మనీ గ్యాంగ్ల హల్చల్... విద్యుత్ చార్జీలు పెంచడమేనా ని సంపద సృష్టి అంటే చంద్రబాబు... సంపద సృష్టి అంటే ప్రజలకు భారం మోపడమేనా చంద్రబాబు... ప్రజలపై బాబు సర్కార్ రూ.15,485 కోట్ల విద్యుత్ భారం... ఆరునెలల్లో రూ.75 వేల కోట్ల అప్పులు చెయ్యడం ఎంటి చంద్రబాబు... మి విజన్ ఎటుపోయింది చంద్రబాబు... ప్రజలను మోసం చెయ్యడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య...ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు హామీలు నేరవేర్చడంలో ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజలను దృష్టి మరాల్చడానికీ వైసిపిపై నిందలు వెయ్యడం ఎంటి చంద్రబాబు. కూటిమి ప్రభుత్వం ఎన్నికల ముందు,తర్వాత బాబు ష్యూరిటీ.. భవిష్యతు గ్యారంటీ అని టీడీపీ నేతలు ప్రచారం చేయగా..వాస్తవ పరిస్థితి చూస్తే బాబు ష్యూరి టీ.. బాదుడు గ్యారంటీ అనేది స్పష్టంగా తెలుస్తోందని ఆరు నెలల్లో రెండుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు వాతలు పెట్టిన చంద్ర బాబు విద్యుత్ చార్జీలు పెంచి,తమపై నిందలు మోపడం దారుణమన్నారు.ఈ ఐదు నెలల్లోనే ప్రజలపై రూ.15,486 కోట్ల అదనపు భారం మోపితే.. చంద్రబాబు హయాంలో ఇప్పటి వరకు రూ.90 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు.ఎన్నికల ప్రచారంలో కరెంట్ చార్జీలు పెంచనని చెప్పి ఇష్టారీతిన పెంచుతున్నారని దుయ్యబట్టారు.విద్యుత్ రంగం పెనుసంక్షోభంలో కూరుకుపోవడానికి చంద్రబాబే ప్రధాన కారకుడని ఇప్పటికే దారుణంగా మండుతున్న నిత్యావసర సరుకుల ధరలు,పప్పు,ఉప్పు మొదలుకుని వంటనూనె వరకు ధరలు,స్కూల్ ఫీజుల మోతకు తోడు విద్యుత్ చార్జీల భారంతో సామాన్యుల నడ్డి విరుగుతోందన్నారు.పీపీఏలతో రూ.87,500 కోట్లు ఆవిరి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైయస్ఆర్ సిపి ప్రభుత్వం,కేంద్ర ప్రభు త్వానికి చెందిన సెకీతో ఇంటర్ స్టేట్ ట్రాన్స్మి షన్ ఛార్జీ (ఐఎస్ఈసీ)తో కలిపి యూనిట్ విద్యుత్ రూ.2.49కే సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుందన్నారు.అంత తక్కువ ధరకే సౌర విద్యుత్ అందుబాటులోకి రావడం వల్ల ప్రభు త్వానికి ఏటా రూ.4,400 కోట్లు ఆదా అవుతుందని,ఈ విధంగా 25 ఏళ్లలో రూ.1.10 లక్షల కోట్లు ఆదా చేస్తే సంపద సృష్టించినట్టే కదా అని చెప్పారు.అదే చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య విండ్ పవర్కు సంబంధించి 3,494 మెగావాట్లకు 133 ఒప్పందాలు చేసుకోగా.. గరిష్టంగా రూ.4.48కు అవగాహన కుదిరిందన్నారు. కూటమి ప్రభుత్వంపై వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు విమర్శలు గుప్పించారు.

## దేశ ఆర్థిక సంస్కరణల రూప కర్త మన్మోహన్ సింగ్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ అభివృద్ధికి నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారని, ఆయన మరణం దేశానికి తీరని లోటని వైఎస్ఆర్సిపి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపాలక్ష్మి చెప్పారు. మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో శుక్రవారం గాండ్ల మిట్ట కూడలి వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రశంసలు అందుకున్న గొప్ప నేత, మేధావి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పనిచేసిన ఆయన ఎన్నో అద్భుతమైన సంస్కరణలను అమలు చేశారని అన్నారు. 1991లో దేశ ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ ఆర్థిక పురోభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందించారన్నారు. నేడు దేశ ఆర్థిక పటిష్టతకు ఆనాడు మన్మోహన్ సింగ్ వేసిన పునాదులే కారణమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప మేధావిని, నాయకుడిని, రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే దేశంలో 3 జి, 4 జి



సేవలు ప్రారంభమై మొబైల్ సాంకేతిక విప్లవం రూపొందు కొనిందన్నారు. 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా ఆయన కొనసాగారని, దేశంలో ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు, సామాన్యుడికి సైతం బలాన్ని చేకూర్చే సమాచార హక్కు చట్టం, గ్రామీణ ప్రాంతాల్లో కరువు నివారణకు చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో చేపట్టినవేనని అన్నారు. నేటికీ వీటి ప్రాధాన్యత తగ్గలేదని కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వీటిని సగౌరవంగా అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందం భారతదేశ విదేశాంగ విధానంలో ఒక మైలురాయని చెప్పారు.సామాన్యుడి చేతికి పాశు పతాస్త్రం వంటి సమాచార హక్కు చట్టం అందించింది ఆ మహానుభావుడేనని కొనియాడారు. నేడు భారతదేశంలో వణికిస్తున్న ఉగ్రవాదులను అణచివేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కూడా మన్మోహన్ సింగ్ హయాంలోనే అవతరించిందని చెప్పారు. దేశంలో మూడు కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు 72 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చంద్రయాన్, మంగళయాన్ ప్రధానిగా మన్మోహన్ నేతృత్వంలో తీసుకున్న నిర్ణయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనజయవర్మ మండలాలకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసింది

**- నియోజకవర్గ ఇన్చార్జ్ కృపా లక్ష్మి**

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** ఎన్నికలకు ముందు విద్యుత్తు చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే కరెంటు చార్జీలను విపరీతం గా పెంచేసి ప్రజలను మోసం చేశారని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ కృపా లక్ష్మి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నియోజకవర్గంలో కార్వేటి నగర్ మండల కేంద్రంలో కరెంటు చార్జీల పెంపుపై పోరుబాటను నిర్వహించారు. గాండ్ల మెట్ట కుడీలీ వద్ద నుంచి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించిఏ డీ ఈ కార్యాలయంలో ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెండాలు చేతబట్టుకుని ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దొంగలు రాజ్యం.. దోపిడి రాజ్యం.. పెంచిన కరెంటు చార్జీలు వెంటనే.. తగ్గించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు



కదిలారు. ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలను పెంచమని చెప్పిన కూటమి పార్టీల నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే విపరీతంగా కరెంటు చార్జీలు పెంచి పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని మాట చెప్పి ఇప్పటి వరకు ఆ మాట ఎత్తకుండా ప్రజలను మోసం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ధనంజయవర్మ, నియోజకవర్గంలో ఉన్న వైఎస్సార్సీపీ సర్పంచులు ఎంపీటీసీలు, ఉపాధ్యక్షులు జడ్పిటిసిలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవటగుంట మహాభారతం ఆలయంలోని శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## జగన్ పాపాలే విద్యుత్ రంగానికి శాపాలు

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** జగన్ చేసిన పాపాలే విద్యుత్ రంగానికి శాపాలుగా



మారాయని, రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరగడానికి కారకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల తెలిపారు. శుక్రవారం నగరం లోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ 2019వ సంవత్సరం నాటికి లాభాలలో ఉన్న విద్యుత్ రంగాన్ని ఒక లక్ష ఇరవై తొమ్మిది వేల కోట్లు రూపాయల నష్టాలలోకి నెట్టింది జగన్మోహన్ రెడ్డి అని, తాను పెంచిన కరెంటు చార్జీలపై తన పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులతో ధర్నాలు చేయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల లోనే విద్యుత్ చార్జీలను పెంచిందని, ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో పది పర్యాయాలు విద్యుత్ చార్జీలను పించిందని, పీపీఏలను రద్దు చేయడంతో సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుండి వెళ్లగొట్టడంతో రాష్ట్రం 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్తును కోల్పోయిందని, ఏపీ జెన్కోను సర్వ నాశనం చేసి విద్యుత్తు అవసరాలు పేరుతో జగన్ తన పార్టీ శ్రేణులతో అధికరేట్లు కు విద్యుత్తు కొనుగోలు చేసి విద్యుత్తు రంగాన్ని నాశనానికి, విద్యుత్ చార్జీల పెంపుకు పునాది వేశారన్నారు. ఇవన్నీ వైకాపా నాయకులు కార్యకర్తలు మరిచి కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచిందని ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుని వెళ్లే ప్రయత్నం నిర్విరామంగా కొనసాగిస్తుందని అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, టిడిపి నాయకులు శ్రీనివాస్ , జాఫర్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ మార్గాలపై అంతర్జాతీయ సదస్సు

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో అమెరికా అలభామ విశ్వవిద్యాలయంవం, బయోటెక్నాలజీ విభాగము ఆధ్వర్యంలో బయోటెక్నాలజీ, మెడిసిన్స్, ప్రివెన్షన్ ఆఫ్ క్యాన్సర్, థెరపీకి అనే అంశంపై అన్ని అంశాలపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు



మాట్లాడుతూ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు బయోటెక్నాలజీ అభివృద్ధి ద్వారానే ఆ మొండి వ్యాధికి చికిత్సను అందించవచ్చు అన్నారు. క్యాన్సర్ కు ఇప్పటికీ సరైన చికిత్స విధానం, ఔషధాల వినియోగం లేనందున బయోటెక్నాలజీ ద్వారా వాటికి సరైన చికిత్స విధానాలను రూపొందించవచ్చు అని అన్నారు. సదస్సు ప్రధాన వక్త అలభామ వర్సిటీ అధ్యాపకుడు డా. మల్ల మిథున్ మాట్లాడుతూ పేగు క్యాన్సర్ నిర్వహణలో గణనీయమైన పురోగతి సాధించబడిందనీ, ముఖ్యంగా మైక్రోసాటిలైట్ స్టేబుల్ (ఎం ఎస్ ఎస్) మెటాస్టాటిక్ కొలొరెక్టల్ కార్సినోమా ఉన్న రోగులకు ఎంసిఆర్ సి టార్గెటెడ్ థెరపీలలో పురోగతులు కీలకమైన వాటితో చెప్పుకోదగిన మెరుగుదలలకు దారితీశాయినీ, ఈ జి ఎఫ్ ఆర్, బి ఆర్ ఏ ఎఫ్, కెఆర్‌ఏఎస్ , విఈజి ఎఫ్, లక్ష్యంగా ఔషధాలు, వివిధ రకాల ఏజెంట్ల వినియోగంతో సహా అభివృద్ధి బయోటెక్నాలజీ, బయో కెమిస్ట్రీ తదితర విభాగాల వలన చికిత్స విధానం అభివృద్ధి చెందుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కేటీ రామకృష్ణారెడ్డి, కన్వీనర్ డా.సరిత, డా జ్యోతి కుమార్ పాల్గొన్నారు.



భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి ఇన్చార్జ్ భూమన అభినయ్

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 456 అర్జీలు

### గ్రామాల అభివృద్ధిలో రెవెన్యూ సదస్సులు కీలకపాత్ర పోషిస్థాయి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శుక్రవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీ నాయుడుపేట మండలం,విన్నమాల



గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, తమకు ఏమైనా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో చుక్కల భూములు, పట్టాల పంపిణీలలో పలు అవకతవకలు జరిగాయని, బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్మశాన వాటికకు స్థలము కేటాయించడానికి, విన్నమాలకు రోడ్డు మంజూరు చేయడానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా శుక్రవారం 35 గ్రామ సభలను నిర్వహించామన్నారు. గ్రామీణ ప్రాంతవాసులకు రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సచివాలయ, సంబందిత అధికారులు పాల్గొని విజయ వంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 12762 అర్జీలు అందాయని శుక్రవారం రెవిన్యూ సదస్సుల ద్వారా456 అర్జీలు వచ్చాయని అందులో హౌస్ సైట్స్ పై - 63, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -14, క్యాస్ట్ వెరిఫికేషన్- 1, ఫామ్ 22 %ూ% పై - 3,రీ సర్వే పై -11, ల్యాండ్ గ్రాబింగ్ పై -1,ఆర్ ఓ ఆర్ పై -254, ఇతర విషయాలకు సంబంధించి 91 వచ్చాయని తెలిపారు. శుక్రవారం వచ్చిన అర్జీలలో 78 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## 420 కేసులో వైకాపా నాయకుడు అరెస్టు

### మరి కొందరు వైసిపి నాయకులుపై కేసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమించి మోసం చేసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు వైసీపీ నాయకుడు జయశ్యామ్‌ను 420 కేసులో తొట్టంబేడు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. జయశ్యామ్ ను శ్రీకాళహస్తి న్యాయ స్థానంలో హాజరు పరచగా ఆయనకు న్యాయమూర్తి 14 రోజులు రిమాండు విధించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కేవీబీపురం మండలం ఎంఎ రాజుల కండ్రిగకు చెందిన శ్రీనివాసులునాయుడు కుమారుడు డి.కేశవులుకు జయశ్యామ్, అతని తల్లి వాసంతి ఇద్దరూ కలిసి నకిలీ ధ్రువపత్రాలతో రాజీవ్ నగర్ సమీపంలో



ఇంటి స్థలం ఆయనకు రూ. 6.60లక్షలకు విక్రయించారు. అధికారుల సాయంతో వారు ఆయనకు విద్యుత్ మీటరు కూడా ఇప్పించారు. ఆ స్థలంలో కేశవులు ఇంటి నిర్మాణం చేపట్టగా... ఈ ఏడాది జూన్ 16న పురపాలక, రెవిన్యూ అధికారులు కలసి ఇంటిని కూల్చేశారు. ఈ విషయమై కేశవులు నేరుగా వాసంతి, జయశ్యామ్ వద్దకు వెళ్లి... తన డబ్బు వాపసు ఇవ్వాలని కోరాడు. అయితే వారు ఇవ్వలేదు. దీంతో కేశవులు ఈ ఏడాది నవంబరు 7న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు. ఈ కేసులో జయశ్యామ్ ను అరెస్టు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మరికొందరు వైసిపి నాయకులపై తొందర్లో కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగ పట్టాలు ఇచ్చి ప్రభుత్వ భూములు విక్రయించిన వారిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో పిచ్చాటూరు రోడ్డు పడమర భాగంలో గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో 150 మందికి దొంగ పట్టాలు సృష్టించి నిరుపేద వారిని మోసం చేసి విక్రయాలు జరపడం జరిగింది. ఈ దొంగ పట్టాలపై శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులు విచారణ చేయగా కొన్ని వాస్తవాలు బయటకు రావడం జరిగింది. దీనిపై దగాపడ్డ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదులు చేయడం జరిగింది. దీని ఫలితంగా ఈరోజు అరెస్ట్ చేశారన్నారు.

## దేశ ఆర్థిక సంస్కరణల రూప కర్త మన్మోహన్ సింగ్

### కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ అభివృద్ధికి నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారని, ఆయన మరణం దేశానికి తీరని లోటని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు చెప్పారు. మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో శుక్రవారం బైరాగి పట్టడలోని ఆల్ ఇండియా రేడియో కార్యాలయం ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగటి గోపాల్ రెడ్డి కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సంతాప సభలో గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రశంసలు అందుకున్న గొప్ప నేత, మేధావి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పనిచేసిన ఆయన ఎన్నో అద్భుతమైన సంస్కరణలను అమలు చేశారని అన్నారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా ఆయన కొనసాగారని, దేశంలో ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు, సామాన్యుడికి సైతం బలాన్ని చేకూర్చే సమాచార హక్కు చట్టం, గ్రామీణ ప్రాంతాల్లో కరువు నివారణకు చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో చేపట్టినవేనని అన్నారు. సామాన్యుడి చేతికి పాశు పతాస్త్రం వంటి సమాచార హక్కు చట్టం అందించింది ఆ మహానుభావుడేనని కొనియాడారు. నేడు భారత దేశంలో వణికిస్తున్న ఉగ్రవాదులను అణచివేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కూడా మన్మోహన్ సింగ్ హయాంలోనే అవతరించిందని చెప్పారు. దేశంలో మూడు కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు 72 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసిహులు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చంద్రయాన్, మంగళయాన్ ప్రధానిగా మన్మోహన్ నేతృత్వంలో తీసుకున్న నిర్ణయాలని అన్నారు. ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చత్తూరు శివశంకర్ మాట్లాడుతూ భారతదేశ ఎంతో గర్వించదగ్గ వ్యక్తి మన్మోహన్ సింగ్ అని దేశ ఆర్థిక సంస్కరణలో ఆయన పాత్ర కీలకమైందని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ రాయల్, యూత్ కాంగ్రెస్ తిరుపతి నగర కార్యదర్శి తవణ్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు రామచంద్రయ్య పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి...

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్ :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నే మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ తో కలిసి మల్లికార్జున మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతల ప్రశంసలు అందుకున్న మహానేత మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన ఆయన..ఎన్నో అద్భుతమైన ఆర్థిక సంస్కరణలు చేశారని తెలిపారు. 1971లో దేశ ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ ఎన్నో ప్రణాళికలు రూపొందించారని ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే సామాన్యుడికి సమాచార హక్కు చట్టం తీసుకు వచ్చారని అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం అమలు పరచడం,శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చంద్రయాన్, మంగళయాన్ ఆయన ప్రధానిగా తీసుకున్న




నిర్ణయాన్ని కొనియాడారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డులు అందించడం,విద్యాహక్కు చట్టం వంటి అనేకమైన సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థికవేత్త అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్,యూనివర్సిటీ నాయకులు బాలాజీ నాయక్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య సమక్షంలో వైసీపీలో చేరిన టిడిపి నాయకుడు వేనాటి బాలసుబ్రహ్మణ్యం రెడ్డి



**తడ మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సమక్షంలో సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వేనాటి బాలసుబ్రమణ్యం రెడ్డి వైసిపి కండువా కప్పుకున్నాడు తడ మండలం వెండ్లూరుపాడు పంచాయతీ చెందిన వేనాటి బాల సుబ్రమణ్యం రెడ్డి శుక్రవారం నాయుడుపేట పట్టణంలో కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో కరెంట్ చార్జీల పెంపుపై ధర్నా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వెనాటి బాలసుబ్రమణ్యం రెడ్డి వైసిపి తీర్థం పుచ్చుకున్నాడు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, అల్లూరు అనిల్ రెడ్డి, కామిరెడ్డి నందారెడ్డి,కెళివి ఆర్ముగం తదితరులు ఉన్నారు.

# భూ సమస్యలకు రెవిన్యూ సదస్సు మంచి అవకాశం

## టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులు రైతులకు మంచి అవకాశమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలబల్లి లో ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఎస్. ద్వారకానాద్ రెడ్డి అధ్యక్షతన రెవిన్యూ సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల కొరకు ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమం ద్వారా ఎవరు భూములు ఎవరు సర్వే చేసారో తెలియని పరిస్థితి ఉనిందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో తారుమారు ఐన రెవిన్యూ రికార్డులను సక్రమంగా చేసేదానికి, భూ యాజమానులకు భూ హక్కులు కల్పించడానికి ఈ రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న



రైతులు అందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమీల రాణి,మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణా,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి,మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవిన్యూ అధికారి మోబీనా, రమేష్,గ్రామ సచివాలయ సర్వేయర్ సూర్య నారాయణ,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు మురళి నాయుడు,సిద్దులయ్య నాయుడు, మదన్ మోహన్ నాయుడు,పసుపులేటి రవి కుమార్,ఉదయ్ నాయుడు,మెరుం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులోని ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తాం

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని ఆకనంబట్టు పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సు లో వచ్చిన ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తాము. రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం ఆకనంబట్టు సదస్సు జరిగింది ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలు వచ్చి భూ సమస్యలపై అర్జీలు ఇచ్చారు ఈ సందర్భంగా తాసిల్దార్ గుర్రప్ప మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి వీఆర్వో, సర్వేయర్ ని పంపించి అర్జీలను పరిశీలించి ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం ఎస్ మనీ వీఆర్వో, సబ్ రిజిస్టర్ ఎండోమెంట్ అధికారులు, రెవెన్యూ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.





# కర్లఘట్టలో లో రైతుల భూ సమస్యల పరిష్కార రెవెన్యూ సదస్సులు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కర్లగట్ట గ్రామ సచివాలయం నందు కర్లఘట్ట రెవిన్యూ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రైతుల కొరకు శుక్రవారం రెవెన్యూ సదస్సును మాజీ ఎమ్మెల్సీ గౌను వారి శ్రీనివాసులు మండల తహశీల్దారు జి. శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, ,హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు తమ భూమికి సంబంధించిన వివిధ రకాల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. మండల తహశీల్దారు జి. శివయ్య మాట్లాడుతూ రైతుల భూమికి సంబంధించిన ముటేషన్,రీ సర్వే 22ఎ,ఆర్ ఓ ఆర్ ల్యాండ్ గ్రాబింగ్, ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ మొదలైన సమస్యలపై ఎలాంటి సమస్యలు ఉన్న అర్జీ రూపంలో తెలిపితే తక్షణం పరిష్కారం చూపుతామన్నారు. ఈ రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల నుండి అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,మండల సర్వేయర్, వీఆర్వోలు,కంప్యూటర్ ఆపరేటర్ అనిల్,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,, ,పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

పుంగనూరు మేజర్‌న్యూస్ : మెడికల్ షాప్ పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బి. నర్సింహులు డిమాండ్ చేశారు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల శ్రీ రాజేశ్వరి మెడికల్ షాప్ పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసి మెడికల్ షాప్ నిర్వాహకుని పై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు బిజెపి ఉపాధ్యక్షులు అయుబ్ భాషా, బిజెపి.నాయకులు పాల్గొన్నారు .



# ఆర్డీఎం గేటుకు వెంటనే మరమ్మతు చేసి పునరుద్ధించాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్డియం రైల్వే గేటు 56 గత నాలుగు రోజులుగా రిపేర్ లో ఉన్నది నాలుగు రోజులుగా పుత్తూరు నుంచి నారాయణవనం క్రాస్, పిచ్చాటూరు, నాగలాపురం ఊతుకోట సత్తి వేడు ప్రజలు, ఉద్యోగ కార్మికులు, విద్యార్థులు సామాన్య ప్రజలు నిత్యం పోయేటువంటి గేటు రిపేర్ కావడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ఆ రైల్వే గేట్ ను వెంటనే మరమ్మత్తులు చేసి పునర్దించాలని సిపిఎం ఆధ్వర్యంలో పుత్తూరు రైల్వే స్టేషన్ మాస్టర్ మేనేజర్ శ్రీనివాసులుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇట్లాంటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీమ్ గేట్ను, మరాఠీ గెట్ ను ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే మేనేజర్ శ్రీనివాసులు స్పందించి రేపు ఆర్ డి యం గేటును మరమ్మత్తులు చేసి పునర్దిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రైల్వే ఓవర్‌ఆధ్వర్యంలోకూడా మేము నివేదిక పంపించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ విజయ్, కేఆర్ సుబ్రహ్మణ్య పిల్లా యాసిన్ భాష, సతీష్ కుమార్ రమేష్ శరవణ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ వెంకటేశ్వర్

**-గత ప్రభుత్వ హయాంలో నియోజక వర్గంలో జరిగిన భూ ఆక్రమనల వలనే పలు భూ సమస్యలు - ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ**



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందనిదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, గ్రామాలలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నాయుడుపేట మండలం లోని విన్నమాల గ్రామం లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఆర్డీఓ కిరణ్మయి, తదితర సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ 33 రోజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, మనం గమనిస్తే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు పీజీ ఆర్ ఎస్ నిర్వహణలో, అలాగే కలెక్టర్ నిర్వహించే పీజిఆర్‌ఎస్ ఫిర్యాదులు అన్నిటినీ పరిశీలిస్తే సుమారు 70 శాతం రెవెన్యూ సమస్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వాటి పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు అని, సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చేసినతొలి 5 సంతకాలలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని తద్వారా రీసర్వే, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల అవకతవకలపై పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారం ద్వారా గ్రామాల్లో తగాదాలు తగ్గిపోయి శాంతి భద్రతలు కూడా మెరుగు పడతాయని అన్నారు. గ్రామాలలోని ప్రజలకు సంబంధించిన భూ సంబంధిత, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో అర్జీలు వస్తున్నాయని, వాటి పరిష్కారం కొరకే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహణ అని, రెవెన్యూ యంత్రాంగం ప్రజల ముంగిటకు వచ్చి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్డీవో, తహశీల్దార్ తదితర రెవెన్యూ అధికారులు గ్రామంలోని ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సంబంధిత, భూములకు సంబంధించిన, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే, మ్యుటేషన్ తదితర సమస్యలు ఉంటే వారి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు అర్జీలు స్వీకరించి పరిష్కారం అప్పటికప్పుడే పరిష్కారం ఐతే పరిష్కారం చూపాలని, లేని పక్షంలో 45 రోజులలో నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని తెలిపారు. ఫ్రీ హోల్డ్ మరియు సెక్షన్ 22 ఎతదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో రెవెన్యూ అధికార యంత్రాంగం పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగ పడుతుందని, తహసీల్దార్, రెవెన్యూఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి,అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఉదాహరణకు సర్వే, అడంగల్, 1-బి రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెస్ సొసైటీ( ఆర్ టి జి ఎస్) రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని, రసీదు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో అర్జీలు రాయడానికి రాని వారి కొరకు ప్రత్యేకంగా అర్జీలు రాసేందుకు ఏర్పాటు చేసామని అన్నారు. సదరు సదస్సులలో రెవెన్యూ అంశాలే కాకుండా ఏవైనా ఇతర సమస్యల అర్జీలు వస్తే వాటిని కూడా స్వీకరించాలని అధికారులకు సూచించారు. సదస్సులో అందిన ఫిర్యాదులు 45 రోజుల లోపల పరిష్కరించడం జరుగుతుందని, జనవరి నెలలో సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేపడతామని తెలిపారు. ల్యాండ్ గ్రాబింగ్ భూ ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే గారు కోరిన మేరకు హైవే నుండి అప్పల పాలెం వరకు 3.30 కిలోమీటర్ల రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అలాగే స్మశాన వాటికకు స్థలం కోరడమేరకు మూడు రోజుల్లో చర్యలు తీసుకుంటామని గిరిజన కాలనీలో ప్రతి ఇంటికి ఒక ట్యాప్ కనెక్షన్ ఇవ్వడానికే వారంలోపు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫేషియల్ అండర్ పాస్ పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, తమకు ఏమైనా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, తను అండగా ఉంటానని అన్నారు. గత ప్రభుత్వంలో చుక్కల భూములు, పట్టాల పంపిణీ లలో పలు అవకతవకలు జరిగాయని, బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలో భూ కబ్జాలు, అక్రమాలు జరిగాయని, పలు అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి చర్యలు తీసుకోవాలని కోరారు. స్మశాన వాటికకు స్థలము కేటాయించడానికి మరియు విన్నమాల కు రోడ్డు మంజూరు చేయడానికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రజల నుండి కలెక్టర్, ఎంఎల్ఏ, సంబంధిత అధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా ,తాసిల్దార్ రాజేంద్ర, ఎంపీడీవో సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు సిరసం బెట్టి విజయభాస్కర్ రెడ్డి, నెలవల రాజేష్ , దాట్ల రాజేంద్ర, ఆమవరపు.సత్యం , వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది,తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీసీలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాలి

**జిల్లా స్థాయిలో దూసుకుపోతున్న కిషోర్ గౌడ్**

**మరోసారి దక్కిన అరుదైన పదవి**

**బిసి సంఘం ఉపాధ్యక్షులుగా కిషోర్ గౌడ్**

**కిషోర్ గౌడ్ కు అభినందనల వెల్లువ**

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్నా బీసీ లందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని జాతీయ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అట్ల కిషోర్ గౌడ్ అన్నారు. మండలంలోని పునభాక గ్రామానికి చెందిన అట్ల కిషోర్ గౌడ్ జిల్లా స్థాయిలో దూసుకుపోతున్నాడు. శుక్రవారం నాడు హైదరాబాద్ బిసి భవన్ లో జరిగిన సమావేశంలో అట్ల కిషోర్ గౌడ్ ను జాతీయ బిసి సంఘ గుర్తించి మరోసారి తనకు అరుదైన పదవిని కట్టు బెట్టింది. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆశీస్సులతో అయన ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జాతీయ సంఘం అంతా కలిసి తిరుపతి జిల్లా జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులుగా అట్ల కిషోర్ గౌడ్ ను మరోసారి నియమించారు. ఈ సందర్బంగా నూతన పదవిని చేపట్టిన అట్ల కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన భాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తామన్నారు. జిల్లా స్థాయిలో బీసీ హక్కుల కోసం,బిసి సమస్యల కోసం పోరాడేందుకు ముందుంటామని తెలిపారు. బీసీ కార్పొరేషన్ కు రావాల్సిన నిధులు,వసతి గృహాలు ఇతర అంశాలపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు,ఇంచార్జి యలగాల నూకలమ్మ,జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్, జాయింట్ సెక్రటరీ నీలాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ జీవితం భావి తరాలకు ఆదర్శనం

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** మచ్చలేని మహనీయుడు నిజాయితీకి మచ్చలేని వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనమని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవితం భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేటలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. నాయుడుపేటలో భారతదేశ మాజీ ప్రధానికి ఘోర అవమానం జరిగిందని .నాయుడుపేట అట్టణంలోని అంబేత్కర్ విగ్రహం వద్ద భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేచేందుకు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి షామియానా వేస్తుంటే పోలీసులు అడ్డుకోవడంపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులతో కలిసి మాజీ ప్రధానికి ఎండలోనే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయన వెంట ఎన్ డి సి సి బి బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ,నాయుడుపేట మునిసిల్పల్ చైర్ పర్సన్ కటక దీపికా , వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాణిపాకం వరసిద్ధునికి రూ.100,116 విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయం భూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కి విశాఖపట్నం కు చెందిన హార్స్ వర్ధన్ అనేదాత రాలు 1 లక్ష 116 డి డి రూపంలో, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు చేతులు మీదగా అందజేశారు. ఈ విరాళ ధాత కు ఆలయ సంప్రదాయ ప్రకారం. స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, అందజేశారు.